RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 328 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

మంగళవారం 17, ఏప్రిల్ 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## హైదరాబాద్‌లో వడగళ్ల వాన



హైదరాబద్,ఏప్రిల్17,(ప్రజా మంటలు): హైదరాబాద్ నగరంలో భారీ వడగళ్ల వర్షం కురిసింది. అబ్జల్ గంజ్, అబిడ్స్, సైదా బాద్, బండ్లగూడ, హిమాయత్ నగర్, ఎల్బీనగర్, నాంపల్లి, చార్మినార్, బాలాపూర్, యాకత్పుర, చాంద్రాయణ గుట్ట, సరూర్ నగర్, కోఠి తదితర ప్రాంతాల్లో వడగళ్ల వాన కురసింది. పలు చోట్ల భారీగా ఈదురు గాలులు వీస్తున్నాయి. సిటీలోని మరికొన్ని ప్రాంతాల్లో వాతావరణం చల్లగా మారింది. అయితే, కొద్దిరోజులుగా ఎండ వేడితో ఇబ్బంది పడుతున్న సిటీ ప్రజలకు ఈ వర్షంతో కాస్త ఉపశమనం లభించింది.

### భయపెడుతున్న కరోనా కొత్త వేరియంట్



- అప్రమత్తంగా ఉండాలని
- ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిక
- దేశంలో 60వేలు దాటిన కరోనా కేసులు
- 24 గంటల్లో 27 మంది మృత్యువాత

5లో

### స్వలింగ సంపర్క వివాహాల గోల వదిలేయండి



- ఇలాంటి పిటిషన్లను ఆమోదించరాదు
- వాటికి చట్టబద్ధత సరికాదన్న కేంద్రం
- సుప్రీంకోర్టుకు తెలియచేసిన కేంద్రం

5లో

### కాంగ్రెస్‌లో చేరిన మాజీ సిఎం జగదీశ్ షెట్టార్



- ఖర్గే తదితరుల సమక్షంలో పార్టీలో చేరిక
- హస్తసాముద్రికం మారుతుందన్న కాంగ్రెస్ నేతలు

5లో






# తెలంగాణకు జాతీయ అవార్డుల పంట

- జాతీయ స్థాయిలో మరోసారి సత్తా చాటిన తెలంగాణ పల్లెలు
- 46 అవార్డులకు గానూ 13 గెలుచుకున్న తెలంగాణ గ్రామాలు
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డుల ప్రదానం
- అవార్డులు అందుకున్న సర్పంచ్‌లు
- అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి



న్యూఢిల్లీ,ఏప్రిల్17,(ప్రజా మంటలు) : తెలంగాణకు మరోసారి జాతీయ స్థాయిలో అవార్డుల పంట పండింది. నెంబర్ వన్ తో పాటు తెలంగాణకు వరుసగా 4 ఉత్తమ అవార్డులు దక్కాయి. ఎనిమిది కేటగిరీల్లో తెలంగాణకు ఉత్తమ అవార్డులు లభించాయి. విజ్ఞాన్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా అవార్డులందుకున్న సర్పంచులు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడా మండలం ముఖరా–కె గ్రామానికి కేంద్ర పురస్కారం లభించింది. దీంతో పాటు రూ. 50లక్షల రివార్డు కూడా కేంద్రం అందించింది. గ్రామ ఉర్జ స్వరాజ్ విశేష్ పంచాయతీ పురస్కారాన్ని అందుకున్న సర్పంచ్ గాగడె మీనాక్షి. సిఎం కెసిఆర్ కృషి వల్లే తమ గ్రామానికి పురస్కారం లభించిందని సర్పంచ్ మీనాక్షి కొనియాడారు. పెద్దపల్లి జిల్లాకు మరో ప్రతిష్టాత్మకమైన జాతీయ అవార్డు దక్కింది. ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామానికి జాతీయస్థాయి పంచాయతీ అవార్డు వచ్చింది. క్లీన్ అండ్ గ్రీన్ విభాగంలో సుల్తాన్‌పూర్ గ్రామ పంచాయతీ జాతీయ స్థాయిలో మూడో స్థానంలో నిలిచి అవార్డు సాధించింది. ఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో ఈ అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. సందర్భంగా సుల్తాన్‌పూర్ గ్రామానికి దక్కిన అవార్డును ఆ గ్రామ సర్పంచ్ అర్షనపల్లి అర్షనపల్లి వేంకటేశ్వర్ రావు.. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, పంచాయతీ కార్యదర్శి వినోద్ కృష్ణలతో కలిసి అందుకున్నారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చేతుల మీదుగా అవార్డును ప్రదానం చేశారు. అవార్డు కింద ఒక షీల్డ్, ప్రశంసా పత్రం, రూ. 50 లక్షల నగదును అందజేశారు. తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, కమిషనర్ హన్మంతరావు, డిప్యూటీ కమిషనర్‌లు, జిల్లా పంచాయతీ అధికారి వీ చంద్రమౌళి, మండల పంచాయతీ అధికారి వెన్నపురెడ్డి అనిల్ రెడ్డి, ఈ–పంచాయతీ స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ రాజయ్య, ఈ–పంచాయతీ ఆపరేటర్ సుంక శ్రీకాంత్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణకు జాతీయ అవార్డులు

- హర్షం వ్యక్తం చేసిన సిఎం కెసిఆర్



హైదరాబాద్,ఏప్రిల్17,(ప్రజా మంటలు) : తెలంగాణ పంచా యతీలు పచ్చదనం, పరిశుభ్రతతో పాటు పలు అభివృద్ధి ఇతివృత్తంతో దేశంలోనే అత్యున్నత స్థాయిలో నిలిచాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్రపతి చేతులమీదుగా దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిష్టాత్మక జాతీయ అవార్డులను అందుకున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మొత్తం 46 ఉత్తమ అవార్డుల్లో 13 అవార్డులను తెలంగాణ కైవసం చేసుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారాల్లోని తొమ్మిది విభాగాల్లో అవార్డులకు ఎంపిక చేయగా.. ఎనిమిది విభాగాల్లో తెలంగాణ అవార్డులను సాధించడం విశేషమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఎం కేసీఆర్ మాట్లాడుతూ..'దేశవ్యాప్తంగా 2.5 లక్షల గ్రామ పంచాయతీలు ఈ అవార్డుల మిగతా... 2లో



## బిఆర్ఎస్‌లో డోర్నకల్ చిచ్చు

- మంత్రి సత్యవతి ప్రకటనతో మరోమారు చర్చ

మహబూబాబాద్,ఏప్రిల్17,(ప్రజా మంటలు) : డోర్నకల్ నియోజకవర్గ రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఇప్పుడు అధికార బిఆర్ఎస్‌లో సీటు పోటీ చిచ్చు రేపుతోంది. ఇప్పటికే తన చావు కురుకుంటున్నారని ప్రస్తుత ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఘాటు విమర్శలు చేశారు. ఈ క్రమంలో పార్టీ అవకాశం ఇస్తే డోర్నకల్ మిగతా... 2లో



## పొంగులేటి కోసం కాంగ్రెస్,బిజెపిల వల

- అమిత్ షాతో ఇప్పటికే చర్చించారని ప్రచారం
- తాజాగా పొంగులేటితో రాహుల్ టీమ్ చర్చలు

హైదరాబాద్,ఏప్రిల్17,(ప్రజా మంటలు) : బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ అయిన మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని బుట్టలో వేసుకునేందుకు బిజెపి, కాంగ్రెస్ పార్టీలు రంగంలోకి దిగాయి. తమ పార్టీలో చేరితే మంచి భవిష్యత్ ఉంటుందని ఇప్పటికే పొంగులేటికి బిజెపి మిగతా... 2లో



## సంక్షేమంలో తెలంగాణ నంబర్‌వన్

- మన పంచాయితీలకే అన్ని అవార్డులు
- సిరిసిల్ల పర్యటనలో పలు కార్యక్రమాలకు కెటిఆర్ శ్రీకారం

రాజన్న సిరిసిల్ల,ఏప్రిల్17,(ప్రజా మంటలు) : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మనసున్న నాయకుడని, అందుకే రాష్ట్ర ప్రజల కోసం ఆయన అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కల్వ కుంట్ల తారకరామారావు అన్నారు. మన పంచాయితీలు బాగా పనిచేస్తున్నాయని, అందుకే అవార్డులు వస్తున్నాయని అన్నారు. ఇది నందరికీ గర్వ కారణమన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండలం రాజన్న పేట గ్రామంలో రూ.35 లక్షల ఖర్చుతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజన్నపేటలో 'మన ఊరు –మన బడి' కార్యక్రమం కింద బడిలో రూ.33 లక్షల ఖర్చుతో మిగతా... 2లో

## ఎపి ప్రజలను ఎక్కడా.. కించపర్చలేదు



- పోలవరం,ప్రత్యేకహోదా,విశాఖ ఉక్కుపై పోరాడాలన్నా
- అయినా మంత్రులు ఏదో అన్నట్లు ఎగిరెగిరి పడుతున్నారు
- మరోమారు తన విమర్శలను కొనసాగించన మంత్రి హరీష్ రావు
- తెలంగాణలో కెసిఆర్‌తోనే అభివృద్ది సాధ్యం అయ్యిందని వెల్లడి
- సిద్దిపేట ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి

సిద్దిపేట,ఏప్రిల్17,(ప్రజా మంటలు) : కొందరు ఎపి నేతలు ఎగిరెగిరి పడుతున్నారని, ఉన్నది అంటే ఉలిక్కి పడుతున్నారంటూ మరోమారు మంత్రి హరీష్ రావు వ్యాఖ్యానించారు. తాను నాలుగుమంచిమాటలు చెబితే ఎందుకంత ఉలుకు అంటూ విమర్శించారు. సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ ఏపీ నేతలపై మండిపడ్డారు. ఏపీకి ప్రత్యేక హోదా కోసం ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు కోసం ఎందుకు పోరాడడం లేదని, పోలవరం పనులు ఎందుకు పూర్తికావడం లేదని నిలదీశారు. ఇందులో ఏమైనా తప్పుందా? అని నిలదీశారు. తాను ప్రజల పక్షాన మాట్లాడానని, ఏపీ గురించి తప్పుగా మాట్లాడలేదన్నారు. అలాగే ఎపి ప్రజలను ఒక్కమాటా అనలేదన్నారు. తెలంగాణ అభివృద్ధిలో చెమట చుక్కలు కార్చిన ప్రతి ఒక్కరూ మా బిడ్డలే అని చెప్పానన్నారు. ఏపీ ప్రజలు ఇక్కడ సెటిల్ అయితే చల్లగా ఉండండి, బాగుండాలని చెప్పానన్నారు. మిగతా... 2లో

### ప్రజానాడి




## నిరుద్యోగులను నిండా ముంచిన కెసిఆర్

- దోషులను వదిలిపెట్టే ప్రసక్తి లేదు: భట్టి

పెద్దపల్లి,ఏప్రిల్17,(ప్రజా మంటలు) : నిరుద్యోగులను కేసీఆర్ నిండా ముంచారని కాంగ్రెస్ సీనియర్ నేత భట్టి విక్రమార్క మండిపడ్డారు. సర్వీస్ కమిషన్ పేపర్ల లీకేజీలో అసలు దోషులను పట్టుకోవడం లేదన్నారు. దీనివెనక ఎవరున్న



కాంగ్రెస్ వదిలిపెట్టదని అన్నారు. అధికారంలోకి రాగానే వీరిని దోషులుగా నిలబెడతామని అన్నారు. రామగుండంలో భట్టి విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో ఉద్యోగాల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. నిరు ద్యోగుల దగ్గర లక్షలు వసూలు చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం ఎమ్మెల్యేకు అభివృద్ధి మీద శ్రద్ధ లేదని విమర్శించారు. బూడిద,ఇసుక దోపిడీ రాజ్యం నడుస్తోందని భట్టి ఆరోపించారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా అంతర్గాం, రామగుండం మండలాకు తాగు,సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. లక్షా అరవై వేలు ఉద్యోగులు ఉన్న సింగరేణిని నేడు నలభై వేలకు తీసుకువచ్చారని మండిపడ్డారు. ఓపెన్ కాస్ట్‌ల పేరుతో సింగరేణి అమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

## ఎక్కడి ధాన్యం అక్కడే సేకరణ

- ఇతర ప్రాంతాలకు వెళ్ళి అమ్మే చర్యలకు చెక్
- మంత్రి గంగుల ఆదేశాలతో అధికారుల చర్య
- మిల్లర్ల అక్రమలకు చెక్ పెట్టిన మంత్రి



కరీంనగర్,ఏప్రిల్17,(ప్రజా మంటలు) : ధాన్యం, బియ్యం రవాణాకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎలాంటి ఆంక్షలు లేకపోయినా... కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలను నియంత్రించేందుకు ఈ యాసంగి సీజన్ నుంచి లోకల్, నాన్‌లోకల్ నిబంధన పెట్టాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఆదేశాలు జారీచేశారు. దీంతో ఎక్కడికక్కడ ధాన్యం సేకరణ కట్టుదిట్టం చేసేలా మార్గదర్శకాలు జారీచేశారు. ఇకనుంచి ఏ ఊరి రైతు... ఆ ఊరి కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించాలి. పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డ్ పరిశీలించి స్థాని కుడా? వేరే ప్రాంతానికి చెందిన రైతా? మిగతా... 2లో




## తెలంగాణకు జాతీయ అవార్డులు

**మొదటిపేజీ తరువాయి..**

కోసం పోటీ పడగా అందులో కేవలం 46 గ్రామాలు మాత్రమే అవార్డులు దక్కించుకున్నాయి. ఇందులోంచి 13 అవార్డులు తెలంగాణకే వచ్చాయి. ప్రకటించిన మొత్తం జాతీయ అవార్డుల్లో 30శాతం రాష్ట్రమే కైవసం చేసుకున్నది. ఈ 13 ర్యాంకుల్లోంచి కూడా నాలుగు ఫస్ట్ ర్యాంకులు తెలంగాణకే రావడం గొప్పవిషయం' అంటూ హర్షం వ్యక్తం చేశారు. ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో సోమవారం జరిగిన 'పంచాయతీల ప్రోత్సాహకంపై జాతీయ సదస్సు అవార్డుల ప్రదానోత్సవం' కార్యక్రమంలో జాతీయ ఉత్తమ అవార్డులను, భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అందుకోవడంపై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును, కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కమిషనర్ హనుమంతరావు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీపీలు, జిల్లా పరిషత్ చైర్మన్లు, పంచాయతీరాజ్ శాఖ అధికారులను సీఎం అభినందించారు. పల్లె ప్రగతి సహా గ్రామీణాభివృద్ధి దిశగా దేశానికే ఆదర్శంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రామీణాభివృద్ధి కార్యాచరణకు ఈ అవార్డులు సాక్ష్యంగా నిలిచాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పంచాయతీల అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం ప్రతి అంశంలోనూ అగ్రగామిగా నిలిచి, అత్యధిక అవార్డులు గెలుచుకున్న స్ఫూర్తితో తెలంగాణ ఆదర్శంగా దేశవ్యాప్తంగా పల్లెల అభివృద్ధి కోసం కృషి కొనసాగిస్తామని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.

## బిఆర్ఎస్‌లో
# డోర్నకల్ చిచ్చు

**మొదటిపేజీ తరువాయి..**

నుంచే పోటీ చేస్తానని మంత్రి సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశిస్తే డోర్నకల్ నుంచి పోటీ చేస్తానన్నారు. తన ఆప్షన్ అయితే డోర్నకల్లేనని అన్నారు. తనకు రాజకీయ భవిష్యత్తు ఇచ్చింది డోర్నకల్ నియోజకవర్గమేనన్నారు. హైదరాబాద్‌లో జరిగిన రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో మంత్రి రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చేసిన వ్యాఖ్యలు డోర్నకల్‌లో పొలిటికల్ హీట్‌ను పెంచేశాయి. ఇటీవలే తన ఓటమికి కుట్రలు చేస్తున్నారని పరోక్షంగా రాథోడ్‌ను ఉద్దేశించి డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడిన విషయం తెలిసిందే. ఇద్దరూ బీఆర్ఎస్‌కు చెందిన నేతలే కావడంతో పార్టీలోనూ చర్చ జరుగుతోంది. సీఎం కేసీఆర్ ఆదేశిస్తే రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున డోర్నకల్ నుంచి పోటీ చేస్తానని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రకటించడంతో ప్రస్తుతం జిల్లా రాజకీయాల్లో ఇది చర్చగా మారింది. డోర్నకల్ నియోజకవర్గానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగులు హైదరాబాద్‌లో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా మంత్రి హాజరయ్యారు. 'మళ్లీ మీరు డోర్నకల్ నుంచి పోటీ చేస్తే.. అన్ని విధాలా సహకరిస్తాం' అని వారు అనడంతో ఆమె స్పందించారు.

తన రాజకీయ జీవితం డోర్నకల్ నుంచే ప్రారంభమైందని, సీఎం కేసీఆర్ అవకాశం కల్పిస్తే తప్పకుండా పోటీ చేస్తానన్నారు. అభివృద్ధిలో భాగంగా డోర్నకల్ మున్సిపాలిటీకి రూ.25 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. త్వరలో డోర్నకల్‌లో మరో గిరిజన గురుకులాన్ని మంజూరు చేయనున్నట్టు చెప్పారు. ప్రస్తుతం డోర్నకల్ ఎమ్మెల్యేగా రెడ్యా నాయక్ కొనసాగుతుండగా మంత్రి కామెంట్స్‌తో నియోజకవర్గంలో రాజకీయాలు వేడెక్కాయి. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ నాగుబండి లక్ష్మణ్, రిటైర్డ్ టీచర్, కళాకారుడు ఆనంద్ కుమార్, అడ్వకేట్ కుమారస్వామి, స్టేట్ చైల్డ్ రైట్స్ కమిషన్ మెంబర్ బృందాదార్ రావు పాల్గొన్నారు.

## పొంగులేటి కోసం
# కాంగ్రెస్,బిజెపిల వల

**మొదటిపేజీ తరువాయి..**

తెలియచేసింది. పార్టీలో చేరాలని కూడా కోరింది. అయితే అనూహ్యంగా పొంగులేటితో కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్ గాంధీ



టీమ్ మంతనాలు జరిపింది. పొంగులేటిని రాహుల్ టీమ్ కాంగ్రెస్‌లోకి ఆహ్వానించింది. దీనిపై పొంగులేటి ఎలా స్పందిస్తారనే దానిపై ఆసక్తి నెలకొంది. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ, అధినేత కేసీఆర్ పై తిరుగుబాటు జెండా ఎగురవేశారు. కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తూ నియోజకవర్గాల వారీగా తన అభ్యర్థులంటూ ప్రకటిస్తున్న నేపథ్యంలో.. పొంగులేటిని పార్టీ నుంచి బీఆర్ఎస్ సస్పెండ్ చేసింది. దీంతో ఆయన ఏ పార్టీలో చేరుతారనేది ఆసక్తి కరంగా మారింది. బీజేపీ ఆయనను పార్టీలోకి ఆహ్వానిస్తూ.. అమిత్ షా స్వయంగా పొంగులేటితో మాట్లాడినట్లు ప్రచారం జరుగుతోంది. వికారాబాద్ పర్యటన సందర్భంగా అమిత్ షా సమక్షంలో పొంగులేటి బిజెపిలో చేరుతారని ప్రచారం సాగుతోంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ కూడా ఆయనను పార్టీలోకి ఆహ్వానించింది. అందుకోసం ఆయనతో మంతనాలు కూడా జరుపుతున్నట్లు సమాచారం. రాహుల్ టీమ్ స్వయంగా రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. ఎన్నికలకోసం రాహుల్ ఓ ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఆ టీమ్ సభ్యులు నిన్న రాత్రి పొంగులేటితో మంతనాలు జరిపినట్లు సమాచారం. సుమారు 6 గంటలపాటు చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. అయితే పొంగులేటి ఇప్పటికిప్పుడు దీనిపై ఏ నిర్ణయం తీసుకోడానికి సుముఖంగా లేరని తెలియవచ్చింది.

# ఎక్కడి ధాన్యం అక్కడే సేకరణ

మొదటిపేజీ తరువాయి..

అని పరిశీలించి అనుమతిస్తారు. ఆ రైతుకు ఎంత భూమి ఉంది.. వరిసాగు చేసిందెంత.. ధాన్యం అతనిదేనా? కాదా? అనే వివరాలు పరిశీలించిన తర్వాత కాంటా పెట్టాలని ఆదేశాలు జారీఅయ్యాయి. ఇందుకుగాను రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు సరిపడా ఏర్పాటుచేస్తున్నారు. రాష్ట్రంలో హైదరాబాద్ మినహా 32 జిల్లాలు ఉన్నాయి. 594 మండలాల పరిధిలో 12,769 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ యాసంగిలో 7,028 సెంటర్లు ఏర్పాటుచేస్తామని మంత్రి కమలాకర్ ప్రకటించారు. చిన్న గ్రామాలైతే... రెండింటికి ఒక సెంటరు, పెద్ద గ్రామాలైతే... ఒకే ఊరిలో రెండు సెంటర్లు!



ఇలా అవసరానికి అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. ఏ ఊరి రైతులు... ఏ కేంద్రంలో ధాన్యం అమ్మాలో కూడా నిర్ణయిం చారు. క్షేత్రస్థాయి అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆదేశాలు జారీచేశారు. రాష్ట్రంలో రైతులు ఎక్కడి నుంచైనా ధాన్యం తరలించి, తమకిష్టమైన కొనుగోలు కేంద్రంలో అమ్ముకునే పద్ధతికి రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ స్వస్తిచెప్పింది. గతంలో ధాన్యం కొనుగోళ్లలో జరిగిన అక్రమాలను, రైతుల పేరుతో రైస్‌మిల్లర్లు చేసిన దందాను పరిగణనలోకి తీసుకొని, రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ ఇచ్చిన ఆదేశాలమేరకు... పౌరసరఫరాల సంస్థ అధికారులు నిబంధనలను మార్చేశారు. ఇక నుంచి ఎక్కడి ధాన్యం అక్కడే కాంటా వేయాలని, పొరుగు గ్రామాలు, మండలాలు, జిల్లాల నుంచి వచ్చిన ధాన్యాన్ని సేకరించొద్దని ఆదేశాలు జారీచేశారు. ధాన్యం కొనుగోళ్ల పక్రియలో ఎక్కడి నుంచైనా తీసుకువచ్చిన ధాన్యాన్ని, మరెక్కడైనా అమ్ముకునే అవకాశం ఇదివరకు ఉండేది. దీంతో లాభాల కంటే నష్టాలే ఎక్కువగా ఉన్నాయి. ఈ సడలింపులను ఆసరగా చేసుకొని రైస్‌మిల్లర్లు, దళారులు



అక్రమాలకు పాల్పడ్డారు. రెండేళ్ల క్రితం 15 మంది రైస్‌మిల్లర్లు అక్రమాలకు పాల్పడుతూ అడ్డంగా దొరికిపోయారు. ప్రైవేటుగా తక్కువ ధరకు కొనుగోలుచేసిన ధాన్యాన్ని, ఎమ్మెస్పీకి కొనుగోలు చేసినట్లు తప్పుడు రికార్డులు సృష్టించి కుచ్చు టోపీ పెట్టారు. అప్పట్లో కొందరు మిల్లర్లపై క్రిమినల్ కేసులు కూడా నమోదయ్యాయి. ఇకపోతే ధాన్యంలో తేమ 17 శాతానికి మించి ఉండకూడదు. ధాన్యాన్ని ఆరబెట్టి, తూర్పారబట్టి సెంటర్లకు తీసుకురావాలని అధికారులు రైతులకు విజ్ఞప్తి చేస్తున్నారు. లేకపోతే ధాన్యం సేకరించబోమని రైతులకు ఇప్పటికే సమాచారమిచ్చారు. ఈసారి వరి ధాన్యం కొనుగోళ్లు గతేడాదితో పోలిస్తే పక్షం రోజులు ముందుగానే ప్రారంభమయ్యాయి. కొన్నిచోట్ల యాసంగి వరి కోతలు ప్రారంభమయ్యాయని, వెంటనే సెంటర్లు తెరవాలని లముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించటంతో... ఈనెల 11 తేదీ నుంచే కొనుగోళ్లు ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. కరీంనగర్, నిజామాబాద్, కామారెడ్డి, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో ఇప్పటికే ప్యాడీ పర్చేస్ సెంటర్లు ప్రారంభమయ్యాయి.

## ఎపి ప్రజలను ఎక్కడా..
# కించపర్చలేదు

**మొదటిపేజీ తరువాయి..**

తాము ఆంధ్రప్రదేశ్ గురించి తప్పుగా ఏం మాట్లాడలేదన్నారు. తెలంగాణలో అన్ని బాగున్నాయని.. ఇక్కడే ఉండండి అనీ, ఆ రోజు అన్నానన్నారు. కానీ ప్రజల్ని, ఏపీని కించ పరచే విధంగా మాట్లాడానని కొందరు నాయకులు అనడం, అది వారి విజ్ఞతకు వదిలేస్తున్నానన్నారు. అడిగినదానికి సమాధానం చెప్పలేక ఇలాంటి మాట్లాడుతున్నారని విమర్శించారు. చేతనైతే ప్రత్యేక హోదా కోసం పోరాడాలని హితవు పలికారు. విశాఖ ఉక్కు కోసం పోరాడాలని, పోలవరం తొందరగా పూర్తి చేసి కాళేశ్వరంలా నీళ్లు అందించాలన్నారు. సిద్దిపేటలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో హరీష్ రావు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నేతలపై మరోమారు ఇలా ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కొందరు నాయకులు ఎగిరెగిరి పడుతున్నారు, ఉన్నది అంటే ఉలిక్కి పడుతున్నారని విమర్శించారు.

విశాఖ ఉక్కు కోసం ఎందుకు పోరాటం చేయడం లేదు.. పోలవరం పనులు ఎందుకు కావడం లేదని ప్రశ్నించాను. ఇందులో ఏమైనా తప్పుందా.? ప్రజల పక్షాన మాట్లాడాను తప్ప.. ఎపీ గురించి తప్పుగా మాట్లాడలేదు. చేతనైతే ప్రత్యేక హోదా కోసం, విశాఖ ఉక్కు కోసం పోరాడండంటూ వ్యాఖ్యానించారు. పోలవరం తొందరగా పూర్తి చేసి కాళేశ్వరం లాగా నీళ్లు అందించండి అంటూ సవాల్ విసిరారు.

ఎన్నికలు వచ్చాయని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బీఆర్ఎస్‌పై నీలపానిందలు వేస్తున్నాయని మంత్రి హరీష్‌రావు మండి పడ్డారు. సోమవారం సిద్దిపేట, మిట్టపల్లిలో అర్బన్ మండల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి మాట్లాడుతూ కాళేశ్వర లేకుంటే ఇన్ని లక్షల ఎకరాలు ఎలా పారేదా అని అన్నారు. గాంధీ భవన్‌లో కూర్చొని కాళేశ్వరం దండగా అంటే.. అన్నవాళ్లను తీసుకొచ్చి కాళేశ్వరం కాలువలో ముంచితే పండగో.. దండగో తెలుస్తుందన్నారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదని, జిల్లా ఏర్పాటు అయ్యిది కాదని, ప్రాజెక్టులు నిర్మాణం అయ్యివి కాదన్నారు. అర్బన్ మండలం సిద్దిపేటకు హైటెక్ సిటీ అయిందని, అభివృద్ధిలో ఈ మండలం దూసుకుని పోతుందని మంత్రి హరీష్‌రావు అన్నారు.

మిట్టపల్లి నుంచి సిద్దిపేట వరకు ఫోర్ లైన్‌తో పాటు రంఘదాంపల్లి వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రం ఏర్పడక ముందు 30 కోట్ల వడ్లు పండితే నేడు 300 కోట్ల వడ్లు పండుతున్నాయని, రాష్ట్రంలో 27వేల కోట్ల వడ్లు పండుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఆకలి చావులు, అంబలి కేంద్రాలు లేవని, సీఎం కేసీఆర్ రైతును బలోపేతం చేశారని, అందుకే భూమి విలువ పెరిగిందన్నారు. నాటి కాంగ్రెస్ పార్టీకి నేటి బీఆర్ఎస్ పార్టీకీ పొంతన లేదని, మన అభివృద్ధి తెరిచిన పుస్తకంలా ఉందని మంత్రి హరీష్ రావు అన్నారు. కళ్యాణ లక్ష్మి రాకముందు బాల్యవివాహాలు జరిగేవని, 9 ఎండ్ల బీజేపీ ప్రభుత్వంలో ఏ ఒక్క మంచి పని చేయలేదని, ధరలు పెంచడం, అమ్మడం తప్ప ఎం చేయలేదని విమర్శించారు. బీజేపీవన్నీ పడగొట్టే పనులు అయితే కేసీఆర్‌వి నిలబెట్టే పనులన్నారు. ఎమ్మెల్యేను కొనడం, ప్రభుత్వాలను పడగొట్టడం, ఈడీలను పంపడం తప్ప ఎం లేదన్నారు. బండి సంజయ్ మాటలు, బూతులు తప్ప రైతులపై ప్రేమ లేదని, బీజేపీ చెప్పేవన్నీ అబద్దాలు తప్ప ఎం లేదని విమర్శించారు. తన చివరి శ్వాస వరకు సేవ చేస్తానని.. తన జీవితం సిద్దిపేట ప్రజలేకే అంకితమని మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు.

# దేశానికే ఆదర్శంగా రాష్ట్ర ప్రభుత్వం

**న్యూఢిల్లీ,ఏప్రిల్17, (ప్రజా మంటలు):** పచ్చదనం, పరిశుభ్రతతో పాటు పలు అభివృద్ధి ఇతివృత్తాలు (థీం) విభాగాల్లో తెలంగాణ పంచాయతీలు దేశంలోనే అత్యున్నత స్థాయిలో నిలిచిన నేపథ్యంలో గౌరవ రాష్ట్రపతి చేతులమీదుగా న్యూ ఢిల్లీలో సోమవారం ప్రతిష్టాత్మక జాతీయ అవార్డులు అందుకోవడం పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మొత్తం 46 ఉత్తమ అవార్డుల్లో 13 అవార్డులను తెలంగాణ రాష్ట్రమే కైవసం చేసుకోవడం మనందరికీ గర్వకారణమని సీఎం అన్నారు.




దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారాల్లో 9 థీం ఆధారిత విభాగాల్లో అవార్డుల ఎంపిక జరగగా, 8 విభాగాల్లో తెలంగాణ రాష్ట్రమే అవార్డులను సాధించడం విశేషమని సిఎం తెలిపారు.

ఈ సందర్భంగా సిఎం కేసీఆర్ మాట్లాడుతూ.. "దేశవ్యాప్తంగా 2.5 లక్షల గ్రామ పంచాయతీలు ఈ అవార్డుల కోసం పోటీ పడగా అందులో కేవలం 46 గ్రామాలు మాత్రమే అవార్డులు దక్కించుకున్నాయి. ఇందులోంచి 13 అవార్డులు తెలంగాణకే వచ్చినయి. అంటే ప్రకటించిన మొత్తం జాతీయ అవార్డుల్లో 30శాతం తెలంగాణ రాష్ట్రమే కైవసం చేసుకున్నది. ఈ 13 ర్యాంకుల్లోంచి కూడా 4 ఫస్టు ర్యాంకులు తెలంగాణకే రావడం గొప్పవిషయం." అని సిఎం కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. డిల్లీలోని విజ్ఞాన భవన్ లో సోమవారం జరిగిన .. "పంచాయతీల ప్రోత్సాహకం పై జాతీయ సదస్సు – అవార్డుల ప్రదానోత్సవం.." కార్యక్రమంలో ఈ జాతీయ ఉత్తమ అవార్డులను, భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అందుకోవడం పట్ల.. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను., కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కమిషనర్ హనుమంతరావు, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీపీ లు, జిల్లా పరిషత్ చైర్మన్లు మరియు పంచాయితీరాజ్ శాఖ అధికారులను సిఎం కేసీఆర్ అభినందించారు పల్లె ప్రగతి సహా గ్రామీణాభివృద్ధి దిశగా దేశానికే ఆదర్శంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రామీణాభివృద్ధి కార్యాచరణకు ఈ అవార్డులు సాక్ష్యంగా నిలిచాయని సిఎం అన్నారు.

పంచాయతీల అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం ప్రతి అంశంలోనూ అగ్రగామిగా నిలిచి, అత్యధిక అవార్డులు గెలుచుకున్న స్ఫూర్తితో తెలంగాణ ఆదర్శంగా దేశవ్యాప్తంగా పల్లెల అభివృద్ధికోసం తమ కృషి కొనసాగుతుందని సిఎం

# సంక్షేమంలో తెలంగాణ నంబర్‌వన్

**మొదటిపేజీ తరువాయి..**

అదనపు తరగతి గదులు నిర్మించి, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. రాజన్నపేటలో వెనుకబాటుతనం ఉండటంతో దత్తత తీసుకుని అభివృద్ధి చేశానని మంత్రి కేటీఆర్ చెప్పారు. ఇండ్లు లేని అన్ని నిరుపేద కుటుంబాలకు గృహలక్ష్మి కింద ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. గ్రామంలో రోడ్ల వెంబడి డ్రైనేజీలను నిర్మిస్తామని, కుట్టు శిక్షణ తీసుకున్న మహిళలకు వారం రోజుల్లో 90 కుట్టు మిషన్‌లు అందజేస్తామని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో కరెంట్ ఉంటే వార్త అని, స్వరాష్ట్రంలో కరెంట్ పోతే వార్త అని మంత్రి పేర్కొన్నారు. రైతు భీమా తెలంగాణ మినహా ప్రపంచలో ఎక్కడా లేదన్నారు. రైతు చనిపోతే భీమా ఇచ్చే ప్రభుత్వం కేవలం కేసీఆర్ ప్రభుత్వమేనని చెప్పారు.రాష్ట్రంలో ఒక లక్ష రైతు కుటుంబాలకు 5 వేల కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందజేశామని మంత్రి తెలిపారు. బీడీ



కార్మికులకు పెన్షన్ లు ఇస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని చెప్పారు. మొత్తం 3,400 తండాలను గ్రామ పంచాయితీలు చేశామని, ఇవన్నీ అంత అల్కటి పనులైతే 68 ఏండ్లలో అప్పటి ప్రభుత్వాలు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. 2014 నుంచి ఇప్పటి వరకు ఒక్క రాజన్నపేట గ్రామంలోనే రూ.20.38 కోట్లను అభివృద్ధి పనుల కోసం ఖర్చు చేశామన్నారు. అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు అందని వాళ్లు ఉంటే వారికీ అందజేస్తామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ దూసుకుపోతున్నదని, దేశంలోని ఆదర్శ గ్రామాల్లో సింహభాగం తెలంగాణలోనే ఉన్నాయన్నారు.

## 70 మంది జర్నలిస్టులకు
# డబుల్ ఇళ్ల పట్టాలు

**సిద్దిపేట ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి నిధులు: హరీష్ రావు**

**సిద్దిపేట,ఏప్రిల్17, (ప్రజా మంటలు) :** సిద్దిపేట ప్రెస్ క్లబ్ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేస్తామని మంత్రి హరీశ్‌రావు అన్నారు. వెనెలేస్ సెంటర్‌లో త్వరలోనే ఎంబీబీఎస్ డాక్టర్‌ను నియమిస్తామన్నారు. త్వరలోనే లాటరీ పద్ధతిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రెస్, పోలీస్, పొలిటీషియన్‌లను ముగ్గురిపై ఎవరు కూడా సానుభూతి ఉండదన్నారు. రాజకీయ నేతలు, ప్రెస్ వాళ్ళు నిత్య విద్యార్థులగా నేర్చుకోవాలని సూచించారు.



మీడియా అనేది ఛాలెంజింగ్‌తో కూడుకున్నదన్నారు. యాజమాన్యాల తీరువల్ల జర్నలిస్టులు చితిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను జర్నలిస్ట్ బాధలను చాలా దగ్గరగా ఉండి చూసానన్నారు. ఉమ్మడి జిల్లాలో జర్నలిస్ట్ లందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేస్తామన్నారు. భవిష్యత్‌లో జర్నలిస్ట్‌ల కోసం శాయశక్తులా సహకారం అందిస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘం లో 70 మంది జర్నలిస్ట్ కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు.

## షర్మిల నివాసం వద్ద భారీగా
# పోలీసుల మొహరింపు

**హైదరాబాద్,ఏప్రిల్17, (ప్రజా మంటలు) :** లోటస్ పాండ్‌లోని వైఎస్ ఆర్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద 'టీ సేవ్' పేరిట దీక్ష చేపట్టేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఆమె ఇందిరాపార్క్ వద్దకు వెళ్లకుండా భారీగా పోలీసులు మోహరించారు. పేపర్ లీకేజీలో పేపర్ లీకేజీలో నిందితులపై చర్యలు తీసుకోవాలని షర్మిల డిమాండ్ చేస్తున్నారు. నిరుద్యోగుల సమస్యలపై ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్షకు పలు పార్టీలు, ప్రజా సంఘాలు పిలుపునిచ్చాయి. ఇందుకోసం పోలీసుల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోగా.. పోలీసులు అనుమతిని ఇవ్వలేదు. ట్రాఫిక్ సమస్యలు వస్తాయనే కారణంతో అనుమతి నిరాకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో తదుపరి కార్యాచరణపై చర్చించేందుకు ముఖ్యనేతతో షర్మిల భేటీ అయ్యారు.

## జిల్లాలో ధాన్యం
# సేకరణకు చర్యలు

**కొనుగోలు కేంద్రాల ఏర్పాటుతో భరోసా**

**నిజామాబాద్,ఏప్రిల్17, (ప్రజా మంటలు):** జిల్లాలో ధాన్యం సేకరణకు అవసరమైన కాంటాలు, టార్పాలిన్‌లు కూడా కొనుగోలు కేంద్రాలకు అందుబాటులో ఉంచుతున్నారు. ఆయా సొసైటీలు, ఐకేపీ కేంద్రాల ఆధ్వర్యంలో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి ధాన్యం కేంద్రాల వద్ద అవసరమైతే ధాన్యాన్ని తూర్పార పట్టేందుకు మిషన్‌లను కూడా అందుబాటులో ఉంచుతున్నారు. కొనుగోలు కేంద్రాలకు కావాల్సిన వసతులను కల్పిస్తున్నారు. జిల్లాలో ఈ ధాన్యం కొనుగోలు చేయగానే మిల్లులకు తరలించేందుకు మిల్లులను గుర్తించారు. వీటి ద్వారా రా రైస్‌ను పట్టేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు ఆరోపణలు ఉన్న మిల్లులు, సీఎంఆర్ ఇవ్వని మిల్లులను పక్కన పెట్టారు. అవసరమైతే మరికొన్ని మిల్లులను తీసుకునేందుకు వాటి కెపాసిటి ఆధారంగా ఏర్పాట్లను చేస్తున్నారు. జిల్లాలో మొదట వందకు పైగా కేంద్రాలను ఒకటి రెండు రోజుల్లోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. ఈ కేంద్రాలను ప్రారంభించడంతో పాటు అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుని తరలింపు చేపట్టే విధంగా చర్యలు చేపట్టారు. ప్రతి కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులను ఉంచడంతో పాటు తరలించిన ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేసేవిధంగా మిల్లులకు కూడా అధికారులను కేటాయింపులు చేస్తున్నారు. సమయం తక్కువగా ఉండడంతో అవసరమని తెప్పించుకుంటునే ధాన్యం కొనుగోలు చేపట్టేందుకు సిద్ధమవు తున్నారు. జిల్లాలో యాసంగిలో 3 లక్షల ఎకరాలకు పైగానే వరిసాగు చేశారు. ఈ సీజన్‌లో దాదాపు పదిలక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. ఈ ధాన్యం సేకరించేందుకు గన్ని బ్యాగుల అవసరం ఎక్కువగా ఉంది. మొత్తం ధాన్యం సేకరించేందుకు ఎఫ్‌సీఐ నిబంధనల ప్రకారం కొత్త గన్నిలు అవసరం ఉంది. ఎఫ్‌సీఐ నిబంధనల మేరకే గన్నిలను వినియోగించాలి. ప్రతి సంవత్సరం ముందే గన్ని బ్యాగులకు ఆర్డర్ ఇచ్చి కలకత్తా నుంచి తెప్పించేవారు.

## శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన కడియం శ్రీహరి

**లింగాల ఘణపురం ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాల ఘణపురం మండల కేంద్రంలో అనారోగ్యం కారణంగా మరణించిన బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కారంపూడి శ్రీనివాస్ కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర



మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి పరామర్శించారు. కార్యక్రమంలో వంగ నాగరాజు, మార్పు శ్రీనివాస్ రెడ్డి, చౌదరపల్లి విజయ్ భాస్కర్, పోకల శంకరయ్య, వేముల క్రిష్టా రెడ్డి, మీసాల క్రిష్ణ, మోహన్ రెడ్డి, కద్దూరి సోమిరెడ్డి, ఏదునూరి వీరన్న, ఏడుకొండలు, కూకట్ల మల్లయ్య, జాని, గొరిగె మథార్, నాగరాజు, విజయ్ మనోహర్, ఎడ్ల రాజు, మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పెంబర్తి హస్త కళాకారిణి రాగి ఈశ్వరమ్మకు జాతీయ స్థాయి "తెలుగు రత్న" అవార్డు

**జనగామ ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా, జయహో భారతీయం సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో వివిధ రంగాలకు చెందిన 30 మంది విశిష్ట వ్యక్తులకు ఉగాది తెలుగు రత్న అవార్డులను విజయవాడలో తుమ్మలపల్లి క్షేత్రయ్య ఆడిటోరియంలో ప్రధానం చేశారు. తెలంగాణ



నుండి ఏకైక వ్యక్తిగా ఎంపికైన ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పెంబర్తి హస్తకళల మొట్టమొదటి మహిళా హస్తకళాకారిణి రాగి ఈశ్వరమ్మను "తెలుగు రత్న" అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి. విజయబాబు, సత్యనారాయణ, ఐఏఎస్ చేతులమీదుగా ఈ అవార్డును అందజేశారు. హస్త కళల విభాగంలో మహిళలను గుర్తించి ఈశ్వరమ్మకు అవార్డు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గ్రామసర్పంచ్ అంబాల ఆంజనేయులు, విశ్వకర్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు అయిలా సోమ బ్రహ్మచారి, ఎంపిటిసి మూల రవి, హస్తకళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అయిలా సోమ నరసింహచారి తదితరులు అభినందనలు తెలిపారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఎంపీడీవో లంకపల్లి భాస్కర్**

**భీమదేవరపల్లి ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో లంకపల్లి భాస్కర్ అన్నారు. సోమవారం మండలంలోని రత్నగిరి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ పాఠశాల



ఆవరణలో గ్రామ సర్పంచ్ ఎంపీటీసీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. స్థానిక సర్పంచ్ వంగ సురేష్ కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు చేయించి, కండ్లజోడుతో పాటు మందులను అందించడం జరుగుతుందని అన్నారు. గ్రామంలోని ప్రజలు కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మహబూబ్ అలీ, ఎంపిఓ నాగరాజు, పంచాయతీ సెక్రెటరీ శ్రీపాద సరిత, వంగర ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాలపోగులలో బి.ఆర్.ఎస్. పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరిక

**లింగాల ఘనపురం ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం నేలపోగుల గ్రామంలో ఎంపిటిసి గుగ్గిళ్ళ నర్సయ్య ఆధ్వర్యంలో నేలపోగుల గ్రామం నుండి బి.ఆర్.ఎస్. పార్టీకి 80 మంది రాజీనామా చేసి



కాంగ్రెస్ పార్టీలో చేరారు. వర్కింగ్ ప్రెసిడెంట్ అంజనీ కుమార్ యాదవ్, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ పోరెడ్డి మల్లారెడ్డి నాయకత్వంలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి, జనగామ జిల్లా ఒబిసి జిల్లా అధ్యక్షుడు లోక్కుంట్ల ప్రవీణ్, సాంస్కృతిక సేన జనగామ జిల్లా అధ్యక్షుడు బోయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో దేవాలయ భూమి

- మొక్కవోని దీక్షతో భూ పోరాటం
- బంగారు తెలంగాణలో తలదాచుకునేందుకు ఇంటి స్థలం లేదు
- సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు నూర్జహాన్ విమర్శ

**కోరుట్ల ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** పట్టణంలో వేలాది మంది పేదలు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు నూర్జహాన్ గుడిసెలను సందర్శించి అనంతరం గుడిసె వాసులతో మాట్లాడి మరి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో పేదలకు గుడిసెలను వేపించినందుకు సిపిఎం నాయకుల పైన ఇసిక మాఫియా కార్పోరేటర్ దాడి చేయడం సరైన పద్ధతి కాదని ఈ దాడికి రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. దాడికి పాల్పడ్డ వాడిని ఇప్పటివరకు పోలీసు యంత్రాంగం అరెస్టు చేయకపోవడం పై మండిపడ్డారు. ఆయనను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటి జాగ కోసం గత 8 రోజులుగా మొక్కవోని దీక్షతో నిర్విరామంగా కొనసాగుతుంది పేద పజల బూ పోరాటం. మండే ఎండల్లో ప్రారంభమైన వారి పోరాటం అనేక ఆటంకాల నడుమ పిల్లా, జెల్లా, ముసలి ముతకా తల్లులతో సాధారణ ఆడవాళ్ళు పోరులో అగ్ర భాగాన నిలిచి పోరాడుతున్న వారందరికీ జేజేలు.. ఇది బంగారు తెలంగాణ అంటూ మోసపూరిత మాటలతో, తల దాచుకోవడానికి కాసింత ఇంటి స్థలం ఇది నేరమా? ఇన్నేళ్లు గ దుస్తున్నా ఇంటి స్థలం లేకపోవడం, ప్రభుత్వ భూములు ఉండి కూడా వారికి సకాలంలో భూమి కేటాయించి ఇండ్లు నిర్మించకపోవడం పోరాడి సాధించుకున్న తెలంగాణకు అవమానకరం కాదా?.. వందల వేల ఎకరాల ప్రభుత్వ భూములను కారు చౌకగా ప్రైవేటు, కార్పోరేట్ సంస్థలకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, ప్రభుత్వ అనుయాయులకు, తెలంగాణ ఏర్పడ్డ తర్వాత వేల ఎకరాల విలువైన ప్రభుత్వ భూములను కబ్జాల పేరుతో అధికార పార్టీ అండదండలతో ప్రజాప్రతినిధులుగా ఉన్నవాళ్లు ఆక్రమించుకున్నారు . వందల ఎకరాల్లో ఫామ్ హౌస్లు నిర్మించుకున్నారు... పేద ప్రజలు ఫామ్ హౌస్ ల కోసం భూములు అడగడం లేదు. విలాసవంతమైన ఖరీదైన భవనాల కోసం జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ కోకాపేటలోని ఖరీదైన భూములను అసలే అడగడం లేదు. న్యాయబద్ధంగా తమకు దక్కాల్సిన భూమి కోసం పోరాడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వానికి చిత్ శుద్ధుంటే గతంలో ప్రకటించిన మాదిరిగా తెలంగాణలో మీ ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వే ఆధారంగా భూమిలేని నిరుపేదలు సొంత ఇల్లు లేని కుటుంబాలు సంఖ్య కూడా తేలింది. ప్రభుత్వం దగ్గర సమాచారం కూడా ఉంది. దానాధారంగా గత ఎన్నికల్లో మీరిచ్చిన వాగ్దానాలకు అనుగుణంగా అందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిన బాధ్యత



ప్రభుత్వంపై ఉంది. పేదలపై కనికరం లేకుండా వ్యవహరిస్తే పేద జనం కడుపు మంటతో రగిలి తిరుగుబాటుకు పూనుకుంటారు. రాజ్యాంగం నిర్దేశించిన మనిషి జీవించే హక్కు, కూడు, గూడు, ఆత్మగౌరవం అనేవి నేటికీ పేదల దరి చేరకుండా నిరాకరించబడుతూ, అవమానింపబడుతూ చేసుకోవడానికి పని, ఉండడానికి 120 గజాల ఇళ్లస్థలం, చనిపోయినాక పూడ్చడానికి ఆరు గజాల స్థలం కోసం పాలక ప్రభుత్వాల విధానాల మూలంగాదేశవ్యాప్తంగా కోట్లాదిమంది జనం తన మనుగడ కోసం గొంతెత్తి నినదిస్తున్న వైనం ఒకవైపు కాగా. 75 ఏళ్ల భారత అమృత్ మహోత్సవాలకు ఆర్భాటాలతో ఆరాటపడుతున్న తీరు అత్యంత అవమానకరం. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం పేదలకు అందరికీ ప్రభుత్వ స్థలంలో ఇల్లు కట్టించి ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సిపిఎం పార్టీ కన్వీనర్ జి. తిరుపతి నాయక్, సిఐటియూ జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన, సిపిఎం పార్టీ పులి అంబేద్కర్ నగరం కమిటీ కన్వీనర్ గుమ్మడి రమేష్, ఈ కమిటీ సభ్యులు హేమలత, ఉమా రెజీనా బేగం,రిజయ్న బేగం, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ఇండ్లపట్టాల కోసం కలక్టరేట్ ముట్టడి

**జనగామ ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు, పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో జనగామ కలక్టరేట్ సోమవారం ముట్టడి చేశారు. జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పందలాదిమంది మహిళలు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి మాట్లాడుతూ.... జనగామ పట్టణంలో దీర్ఘకాలంగా వేలాది మంది నిరుపేదలు కిరాయిలకుంటూ తమ జీవనం గడుపుతున్నారని, అలాంటి వారి పక్షాన నిలిచిన సిపిఐ పార్టీ అనేకమార్లు ధర్నాలు, రాస్తారోకోలు, పికెటింగ్ లు చేశామని, లబ్ధిదారుల దరఖాస్తులతో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఎమ్మార్వోలకు వ్యక్తిగత దరఖాస్తులు ఇచ్చారని తెలిపారు. జనగామలో పేదల కోసం సుమారు 35 ఎకరాల స్థలమును షామీర్ పేట శివారులో కొనుగోలు చేసి




ఇప్పటికీ అందులో నుండి మొదటి విడత రెండో విడత కొందరికి మాత్రమే కానీ ఇంకా 600 డబ్బులు బెడ్ రూములు ఉన్న ఇప్పటివరకు వాటిని పూర్తి చేయకుండా లబ్ధిదారులకు అందించకుండా కాలయాపన చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మిగతా 16 ఎకరాల్లో ఖాళీ స్థలంలో ఇప్పటికే పట్టాలు ఇచ్చిన వారికి స్థలం అప్పగించి మిగతా భూమిలో పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిల్లా నంబర్ రైల్వే ట్రాక్ పక్కన ఉన్న భూమిలో రిక్షా కార్మికులకు హమాలీ కార్మికులకు రైస్ మిల్ కార్మికులకు పట్టాలు ఇచ్చిన ఇంతవరకు వారికి భూమి అప్పగించకపోవడాన్ని సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని,ప్రభుత్వం ఇలానే కాలయాపన చేస్తూ పోతే ఎక్కడ ప్రభుత్వ ఖాళీ స్థలం ఉన్న అక్కడికెళ్లి ప్రభుత్వ భూములు ఆక్రమిస్తామని, లేని వాళ్ళందరికీ గుడిసెలు వేయించి తీరుతామని రాజారెడ్డి హెచ్చరించారు. ఇండ్ల స్థలాల సమస్యలతో పేదల మధ్య ఎలాంటి సమస్యలు సృష్టించకూడదని, వారిని రెచ్చగొట్టే విధంగా ఎవరూ మాట్లాడవద్దని, అందరికీ వచ్చే విధంగా కలిసి పోరాటం చేస్తేనే సమస్య పరిష్కారం అవుతుందని రాజారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, జిల్లా నాయకులు ఆది సాయన్న, మంగళంపల్లి జనార్ధన్, చొప్పరి సోమయ్య, చింత కింది అరుణ, పాతూరి ప్రశాంత్, కేమిడి మల్లయ్య, మోటి శ్రీశైలం, చల్లోజు మల్లేశం, గుంటి కుమారస్వామి, పండుగ నిర్మల, గుగులోత్ సఖి, సీతారాం నాయక్, గోల్కొండ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోకు సమ్మె నోటీస్ అందజేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

**గొల్లపల్లి ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రెగ్యులరైజ్ చేస్తానని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గొల్లపల్లి ఎంపీడీవో నవీన్ కుమార్ కు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సోమవారం సమ్మె నోటీసును అందజేశారు. టీపీ ఎస్ ఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మండల శాఖ అధ్యక్షుడు ఎండి షరీఫ్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ 2018 ఏప్రిల్ మాసంలో విధుల్లో చేరిన పంచా.యతీ కార్యదర్శుల ప్రొబిషన్ పీరియడ్ 22 ఏప్రిల్ మాసంలో పూర్తి అయినప్పటికీ సీఎం కేసీఆర్ మరో సంవత్సరం ప్రభుత్వం పీరియడ్ పూర్తి చేయాలని



ఇచ్చిన ఆదేశాల మేరకు 2023 ఏప్రిల్ 11 వరకు పూర్తి చేశామని తెలిపారు. అయితే ఇప్పటివరకు తమను రెగ్యులర్ రైస్ చేయకుండా జాప్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలు విజయవంతం చేయడంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చిత్తశుద్ధితో పనిచేస్తూ ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడంలో అవిరాల కృషి చేస్తున్నారన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం తమ శ్రమను గుర్తించకుండా చులకనగా చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 28 నుంచి ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాధిక సమ్మె చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఎంపీడీవోకు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నక్క లక్ష్మణ్ మహేష్, మణికంఠ, మల్లికార్జున్, మహేష్, వెంకటేష్, రవీందర్ రెడ్డి, మహేష్, విక్రమ్, సాయిలు సంజీవ్, వెంకటేష్, పూర్ణిమ, శ్రీవాణి, తదితర జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రైతులతో వ్యవసాయ క్షేత్ర పర్యటన

**నానో యూరియా ఫలితాలను వివరించిన ఇఫ్కో బృందం**

**భీమదేవరపల్లి ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామంలో సోమవారం ఇఫ్కో ఆధ్వర్యంలో పాలి - 4, నానో యూరియా మీద క్షేత్ర దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 65 మంది పాల్గొన్నారు. ఈ క్షేత్ర




పర్యటనలో ముల్కనూర్ సహకార సంఘ వ్యవసాయ అధికారులు సంగ శ్రీనివాస్, ముచ్చ అచ్యుతరెడ్డి, ఇఫ్కో కంపెనీ ప్రతినిధులు సాయి ప్రసాద్, వినోద్ షిండే, అక్షయ్ రెడ్డి, సత్యకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రైతులకు నానో యూరియా, పాలి - 4 ప్రోడక్ట్ వాడిన వ్యవసాయ క్షేత్రంలో వచ్చిన ఫలితాలను రైతులతో సందర్శించి వాటి ఫలితాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నానో యూరియా ఒక యూరియా బస్తాకు సమానమని, ఎకరానికి రెండుసార్లు స్ప్రే చేయాలన్నారు. ఒక నానో యూరియా బాటిల్ 500 ఎంఎల్ ఒక ఎకరానికి 8 పంపులతో వాడితో సరిపోతుందన్నారు. పాలి - 4 ఒక ఎకరానికి 100 కిలోలు రెండు దఫాలుగా పంట నాటిన 15 రోజులకు ఒకసారి, 45 రోజుల తర్వాత ఒకసారి వాడాలని తెలిపారు. దీనితో పంట దిగుబడి ఎక్కువగా వచ్చి రైతులకు సత్ఫలితాలు అందుతాయని తెలిపారు.

## ది ఫర్టైల్ బ్రేన్స్ అంతర్జాతీయ ఆంగ్ల సాహిత్య జూమ్ సమావేశంలో రేణుకుంట్ల మురళి

**జనగామ ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** ది ఫర్టైల్ బ్రేన్స్ అంతర్జాతీయ ఆంగ్ల సాహిత్య సంస్థ ఓపెన్ థీమ్ పై సంస్థ అధినేత ప్రసన్న కె. కుమార్ ఆధ్వర్యంలో జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రపంచం నలుమూలల నుండి కెనడా, యుకె, యుఎస్ఏ, పాకిస్థాన్, బ్రెజిల్, ఫిలిఫ్ఫీన్స్, సింగపూర్, ఇజ్రాయెల్, బెహారాన్ దేశాల నుండి సుమారు ముప్పై మంది ప్రముఖ కవులు, రచయితలు పాల్గొని భౌగోళిక అంశాలు, నదులు, ప్రకృతి, గ్రహాలు పై రాసిన తమ కవితలను ఆలపించారని తెలంగాణ రాష్ట్రం నుండి చాలా చురుకుగా పాల్గొంటున్న సంస్థ




రాష్ట్ర కో-కన్వీనర్ రేణుకుంట్ల మురళి తెలిపారు. ఈ సమావేశంలో బసుదేవ్ పాల్, డాక్టర్ గంగలక్ష్మి పట్నాయక్, రేయ్ విటాకర్, రేణుకుంట్ల మురళి, మనటిటా హచిన్ సన్, ఐజాక్ కొహీన్, శ్రధరన్ పరకోడే, గస్టవ్ సలాస్, డాక్టర్ గార్గి షా, శ్యాం ప్రసాద్ పట్నాయక్, డాక్టర్ మోలి జోసెఫ్, రాబర్ట్ ఫ్లెమింగ్, లారా గ్రావెల్, డోమినిక్ విండ్రమ్, డాక్టర్ మహేశ్వర్ దాస్,డాక్టర్ సుడిపా మిశ్రా, గరిమ సుడాన్ కపూర్, షాలిని నంద కియోల్కర్, కలిపద ఘోష్ తదితరులు పాల్గన్నారు.

## ఇబ్రహీంపట్నం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా బి. దివాకర్

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల ప్రెస్ క్లబ్ ద్వితీయ సంవత్సరం ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది, మండల కేంద్రంలోని లక్ష్మీ



వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సమావేశం ఏర్పాటు చేసి సమావేశంలో ఎన్నికలు జరిగినాయి, అధ్యక్షులుగా బోడ దివాకర్, ఉపాధ్యక్షుడిగా నేమురి నరేందర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీపాద లింబాద్రి, క్యాషియర్ గా మద్దేనపల్లి నాగేష్, కార్యవర్గ సభ్యులుగా దగ్గుల అశోక్, బెజ్జారపు శ్రీకాంత్, బెజ్జారపు శ్రీనివాస్, ముప్ప రవి, మాదస్తూ రాజేష్, పల్లెమీది మహేందర్, బండ పోచయ్య, పుప్పాల నగేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.



జనగామ జిల్లా లింగాల ఘణపురం మండలంలోని నాగారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య

# కుడితిలో పడ్డ బల్లిలా బిఆర్ఎస్ పరిస్థితి!

విశాఖ ఉక్కు విషయంలో కేంద్ర వైఖరిని ఎండగట్టేందుకు ఇప్పుడు బిఆర్ఎస్ మంత్రులు ఏం చెబుతారో చెప్పాలి. విశాఖ ఉక్కు ప్రవేటీకరణలో వెనక్కి తగ్గలేదని కేంద్రం తెగేసి చెప్పింది. విశాఖకు వచ్చిన కేంద్రమంత్రి కులస్తే ప్రజలతో పాటు..ప్రధానంగా బిఆర్ఎస్ చెవిలో పూలు పెట్టి వెళ్లారు. తమవల్లనే ప్రైవేటీకరణ ఆగిందని, కేంద్రం దిగి వచ్చిందని చెప్పిన తెలంగాణ మంత్రులు కెటిఆర్,హరీష్ రావు, జగదీశ్‌రెడ్డిలు ఇప్పుడు సమాధానం చెప్పాలి. ముఖ్యంగా ఎపి ప్రజలకు ఏం సమాధానం చెప్ప బోతున్నారో చెప్పాలి. కేంద్రాన్ని అడ్డుకునే ప్రయత్నాలు ఎలా ఉంటాయో చెప్పాలి. విశాఖ ప్రజల్లో విశ్వాసం కలిగించే ప్రయత్నాలు ఉన్నాయా లేదా చెప్పాలి. కేంద్రం విశాఖ ఉక్కుపై ముందునుంచీ ప్రైవేటీకరణ మంత్రం పాడుతోంది. ఓ రకంగా కేంద్రమంత్రి కులస్తే వచ్చి.. బిఆర్ఎస్‌ను, మంత్రులను ఫూల్స్ చేసి పోయారని గుర్తించాలి. అందువల్ల ఇప్పుడు కేంద్రంపై విమర్శలు చేయడం మాని కార్యాచరణ ప్రకటించాలి. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు ఏం చేయబోతున్నారో చెప్పాలి. కేవలం రాజకీయ ప్రకటనలతో మభ్య పెట్టడం మానుకోవాలి. కేంద్రం ఆడిన నాటకంలో బిఆర్ఎస్ నేతలు భంగపడ్డారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి ముడిపదార్థాలు లేదా మూలధనం సమకూర్చేందుకు దరఖాస్తులు పిలవడం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున సింగరేణి సంస్థ బిడ్ వేయనున్నట్టు ప్రకటించడంతో బిఆర్ఎస్ ప్రైవేటీకరణను అడ్డుకునే ప్రయత్నం చేసిందని నమ్మించారు. ఈ క్రమంలో రాజకీయ పార్టీలు ఎవరికి వారు పరస్పర విమర్శలతో వాతావరణాన్ని వేడెక్కించారు. మొత్తంగా తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీల అసలు రంగు ఏంటన్నది బయట పడింది. రాష్ట్ర ప్రభుత్వాల పరిమితులు తెలుసుకోకుండా అధికార, ప్రతిపక్ష పార్టీలు రాజకీయ ప్రయోజనాల వేటలో ప్రజలను నమ్మించాలని బొక్కమోల్తా పడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో పాదం మోపాలని చూస్తున్న కెసిఆర్‌కు, బిఆర్ఎస్‌కు అంతా కలసి వచ్చిందన్ననమ్మకం కలిగించే ప్రయత్నం చేశారు. మంత్రులు ఓ అడుగు ముందుకు వేసి కెసిఆర్ తలచుకుంటే..అంటూ మోడీకి సవాళ్లు విసిరారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడంతోపాటు ఆంధ్ర ప్రజల అభిమానాన్ని చూరగొన్నట్లు ప్రకటించుకు న్నారు. విశాఖ ఉక్కును తాము కొనుగోలు చేస్తామని కేసీఆర్ అండ్ కో ప్రకటించుకుంది. కెసిఆర్‌కున్న స్పృహ,జ్ఞానం ఎపి సిఎం జగన్మోహన్ రెడ్డికి లేదని అక్కడి విపక్షాలు మండిపడ్డాయి. ఈ క్రమంలో ఇరు రాష్ట్రాల మంత్రుల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరిన విషయాన్నీ చూశాం. ఈ తతంగం జరుగు తుండగానే విశాఖ ఉక్కును ప్రైవేటీ కరించే ఆలోచన లేదన్నట్టుగా కేంద్ర సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే ప్రకటన చేశారు. అంతే... విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆగిపోవడానికి తమ నాయకుడు కేసీఆరే కారణమంటూ తెలంగాణ మంత్రులతోపాటు






బీఆర్ఎస్ ఆంధ్రప్రదేశ్ నేతలు కూడా చంకలు గుద్దుకున్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆగలేదని కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ తేల్చి చెప్పడంతో ఇప్పుడు అంతా తెల్ల మొహం వేశారు. వీరతాళ్లు వేసుకున్న బిఆర్ఎస్ మంత్రులు అప్పటి నుంచి మాటక కూడా మాట్లాడడం లేదు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కానీ, బ్లాస్ట్ ఫర్నేస్‌ను కానీ కొనుగోలు చేసి, నడిపేంత ఆర్థిక బలం సింగరేణి సంస్థకు కూడా లేదు. సింగరేణి నిధులు కరిగిపోగా.. అప్పుల కోసం వేట మొదలుపెట్టింది. అప్పుల కోసం ఆర్థిక సంస్థల చుట్టూ తిరుగుతోంది. ప్రతి ఏటా భారీ లాభాలను ఆర్జిస్తున్నట్టు ప్రకటనలు చేస్తూనే అప్పుల కోసం అన్వేషించడం మేడిపండు చందంగా కనిపిస్తోంది. ఈ క్రమంలో విశాఖ ఉక్కుకు ముడిపదార్థాలు సరఫరా చేయడం లేదా మూలధనం సమకూర్చేందుకు సింగరేణి సిద్ధం కావడం సహజంగానే ఆశ్చర్యం కలిగిస్తుంది. అయితే కేసీఆర్ ఆదేశించారు గనుక సింగరేణి అధికారులు ముందూ వెనుకా ఆలోచించకుండా విశాఖ వెళ్లి వచ్చారు. జాతీయపార్టీగా బిఆర్ఎస్ ప్రకటించాక..ఎపిలో రాజకీ యాలు వెలగబెట్టాలనుకుంటున్న కెసిఆర్ విశాఖ ఉక్కు కొనుగోలు నాటకానికి తెరతీశారు. తెలంగాణలో అనేక ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలు, ఫ్యాక్టరీలు మూతపడినా వాటిని తిరిగి తెరిపించే ఆలోచన కూడా చేయని ముఖ్యమంత్రి కేసీఆర్ విశాఖ ఉక్కును కొంటామని ప్రకటనలు చేయగానే ఎవరు కూడా అనుమానం వ్యక్తం చేయలేదు. ఎందు కంటే నిజాం షుగర్స్ 9 ఏళ్లయినా తెరుచుకోలేదు. ఆజంజాహీ ముచ్చటేలేదు. ఆసియాలోనే అతి పెద్దదిగా గుర్తింపు పొందిన నిజాం షుగర్ ఫ్యాక్టరీ మూతపడి కార్మికులు రోడ్డుపాలయ్యారు. తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే మూతపడిన ఈ ఫ్యాక్టరీని తెరిపిస్తామని 2014 ఎన్నికల సందర్భంగా కేసీఆర్ ప్రకటించారు. ఉమ్మడి వరంగల్‌లోని ఏపీ రేయాన్స్ ఫ్యాక్టరీ పరిస్థితి కూడా ఇంతే. తెలంగాణలో మూతపడి న పరిశ్రమల ఊసెత్తని కేసీఆర్ పొరుగు రాష్ట్రంలోని ఉక్కు ఫ్యాక్టరీ గురించి మాట్లాడటం, ప్రైవేటీకరణను అడ్డుకుంటామని ప్రకటనలు చేయడం కేవలం రాజకీయం కోసం తప్ప మరోటి కాదు. నిజంగానే కెసిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే తెలంగాణలో మూతపడ్డ పరిశ్రమలను తెరిపించే ప్రయత్నం చేయాలి. ప్రజలను ఆదుకునే క్రమంలో ఇలాంటి వాటి గురించి ఆలోచించాలి. ఎపి ప్రజల గురించి కూడా ఆలోచిస్తే విశాక ఉక్కును ప్రైవేటకరించకుండా ఢిల్లీలో పోరాడాలి. ఢిల్లీ ప్రభుత్వాన్ని నిలదీయాలి. అన్ని రాజకీయపార్టీలను కూడగట్టి కేంద్రాన్ని నిలదీస్తే కెసిఆర్ చిత్తశుద్ధితో ఉన్నట్లు ప్రజలు కూడా నమ్ముతారు. ఎన్నికల ముందు చేసే ప్రయత్నాలు ఎప్పటికైనా బెడిసి కొడతాయి. రాజకీయాలు చేయడం వేరు..ప్రజలకు సేవచేయడం వేరు..ప్రజలను నమ్మించి ఓట్లు కొనుగోలు చేయడం వేరు. ఈ ప్రక్రియలో ఎవరు ఎటువైపు అన్నది ప్రజలు గమనిస్తూనే ఉంటారు. అందువల్ల చిత్తశుద్ధితో చేసే ప్రయత్నాలను మాత్రమే ప్రజలు స్వాగతిస్తారు. ఎందుకంటే ఇప్పుడు కెసిఆర్, బిఆర్ఎస్ మంత్రులు విశాక విషయంలో కుడితిలో పడ్డ బల్లిలా మిన్నకున్నారు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## మర్యాదగా అడుగుతా

విజయపురి రాజ్యములో విజయాల పంటలు అధికంగా పండేవి. ప్రయత్నమే సగం విజయమని నమ్మేవారు. అలాంటి రాజ్యంలో రాజయ్యకు ఇద్దరు కుమారులు నీలయ్య, జనార్ధనలు ఇద్దరు బడికి పోయేవారు.

నీలయ్య గురువులను చూస్తూ, వారు చెప్పింది శ్రద్ధగా విని నాకు విజయం కావాలి. నేను గొప్పవాణ్ణి కావాలని సదుద్దేశంతో చదివేవాడు. అందరితో కలిసిమెలిసి ఉండి ఎన్నెన్నో తెలుసుకుంటూ, తనకు తెలిసింది చెప్పేవాడు.





జనార్ధన్ ఎవరితో కలవకుండా పొగరుగా ఉండేవాడు. గురువులు చెప్పేది సరిగా వినేవాడు కాదు. నాకు అన్నీ తెలుసు అనుకుంటూ అందరిని తక్కువ చేసి మాట్లాడేవాడు.

ఇది గమనించిన రాజయ్య అయ్యో వీడు ఈ విజయపురిలో చెడబుట్టినాడు. దారికి తేవాలి అనుకున్నాడు.

ఒకరోజు మొక్కై వంగంది మానై వంగదు కదా ఈ చిన్నతనంలోనే జనార్ధన్ మార్చాలి. అని రాజయ్య అనుకున్నాడు.

ఏరా జనార్ధన్ బావానందపురుంకు పోయి సీతయ్య దగ్గర డబ్బులు తీసుకురా అంటూ ఉత్తరం రాసి ఇచ్చాడు.

నేను పోను నాకు సైకిల్ తొక్కడం సరిగా రాదు అన్నాడు జనార్ధన్.

చేస్తేనే కదా పనులు తెలిసేది అన్నాడు రాజయ్య.

నాకు అన్నీ తెలుసు అన్నాడు జనార్ధన్.

నాయనా నేను పోనా అంటూ నీలయ్య వచ్చాడు. వద్దురా నీకు వేరే పని ఉంది అన్నాడు రాజయ్య.

సరేలే ఆ ఉత్తరం ఇలా ఇవ్వు అని జనా జనార్ధన్ సైకిల్ ఎక్కాడు. ఇప్పుడు సైకిల్ అంత దూరం తొక్కలా, ఎంత దూరము ఎంత తొక్కినా ఊరు రాదే. అయినా వాళ్ళ ఇల్లు ఎక్కడ ఉందో ఏమో అనుకున్నాడు జనార్ధన్.

సైకిల్ తొక్కి తొక్కి అలసిపోయాడు జనార్ధన్. ఎండ వేడిమి ఎక్కువయింది. దానితో ఒక చెట్టు కింద నీడలో నిలబడ్డాడు. చల్లటి గాలికి జనార్ధన్ ఆగి పోయాడు. మళ్ళీ మళ్లీ పోదాము అని అనుకున్నాడు. మెల్లగా కాలు సాపాడు నిద్ర ముంచుక రావడంతో నిద్రపోయాడు.

ఏదో సప్పుడుకు మేలుకువ వచ్చింది. అమ్మో చీకటికి కమ్ముకునేలా ఉంది అంటూ లేసి సైకిల్ ఎక్కాడు. గబగబా తొక్కుతూ భావానందపూర్ చేరుకున్నాడు.

సీతయ్య ఇల్లు కనుక్కోవడం ఎలా అనుకున్నాడు. ఎదురుగా వచ్చిన వ్యక్తిని సీతయ్య ఇల్లు ఎక్కడ అని పొగరుగా అడిగాడు జనార్ధన్. అమ్మో వీడు ఇంత లేడు వీని గర్వం తగ్గాలంటే వీనికి సరైన ఇల్లు చెప్పకూడదు అని అనుకున్నాడు. వేరే వైపు అదిగో ఆ దారి వెంట పోతే చివరి ఇల్లు అని చూపిస్తాడు.

దారిలో మళ్ళీ ఒకరిని అలాగే అడిగాడు. అతను కూడా ఇలాగే మరోవైపు చూపాడు అలా మూడు వీధుల్లో తిరిగాడు. జనార్ధన్ ఆలోచనలో పడ్డాడు.

రాత్రి అవుతుంది సీతయ్య ఇల్లు దొరకపట్టడం ఎలా. నా మాట తీరు బాగాలేదా ఏందీ. అనుకున్నాడు. తెలుగు సారు మహేష్ అన్నట్లుగా అన్నలా మర్యాదగా మాట్లాడితే ఎవరైనా సరైన దారి చూపిస్తారేమో అనుకున్నాడు. మీరు కాస్త సహాయం చేయగలరా అని వినయంగా అడిగాడు అడిగిన తీరును బట్టి ఆ పెద్దాయన ఇల్లు ఇదే. సీతయ్య ఉన్నావా నీ గురించి ఎవరో అబ్బాయి వచ్చారు చూడు అంటూ పురమాయించాడు. అతని వెళ్ళిపోయాడు.

మాటకున్న విలువ ఇంత గొప్పదా! పని ఆపుకొని వచ్చి నాకు సహాయం చేశాడు. అని జనార్ధన్ సీతయ్య గారికి నమస్కరించాడు.

నాయన రాసిన ఉత్తరం ఇస్తూ వినయంగా నిలబడ్డాడు. బాబు రాత్రి అయింది ఈరోజు ఇక్కడే ఉండు రాత్రి పూట ప్రయాణం ప్రమాదం. అంత మంచిది కాదు. వీడు మా కొడుకు సుందరయ్య తో మాట్లాడుకుంటూ ఉండు. నీలాగే బడికి పోతున్నాడు అని కొడుకును పరిచయం చేస్తాడు. రాత్రి మంచి భోజనం పెట్టాడు ఎన్నెన్నో విషయాలు చెబుతూ సీతయ్య మాటలు శ్రద్ధగా విన్నాడు. ఎన్నో విషయాలు జనార్ధన్ కు తెలిసాయి. వడ్డించిన విస్తరిలాగా జనార్ధన్ ఉన్నాడు. వినయము విధేయతలు పెరిగాయి.

ఓహో అన్నకు విలువ ఎందుకు వచ్చిందో ఇప్పుడు తెలిసింది. నేను కూడా నేటి నుండి శ్రద్ధగా వింటాను. పనులు చేస్తాను. ఎదుటి వారితో మర్యాదగా మాట్లాడతాను. అనుకున్నాడు జనార్ధన్.

దానికి సుందరయ్య కూడా తోడు కావడం. సుందరయ్య తెలివైన విద్యార్థి. చిన్న తరగతి చదువుతున్నాడు.చిన్న తరగతి చదువుతున్నాడు. అతను కూడా మంచిగా మాట్లాడడంతో మంచిగా అనిపించింది.

జనార్ధన్ ను మార్చిన సీతయ్యకు లోలోనే నమస్కరించుకున్నాడు. రాజయ్య కొడుకులో మార్పు వచ్చినందుకు సంతోషించాడు.

– పెందోట వెంకటేశ్వర్లు, సిద్దిపేట.
9440524546

# సౌర విద్యుత్ ప్రయోగాలు పెంచాలి!

దేశంలో నేటికీ నిరంతర విద్యుత్ అన్నది కలగానే ఉంటోంది. ఉన్న విద్యుత్ ప్రజలకు ఖరీదైన వస్తువుగా మారింది. ఈ క్రమంలో సౌర విద్యుత్ ఉత్పత్తి, అధ్యయనం జరగాలి. సౌర విద్యుత్‌ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేసే సులైవన వ్యయస్థలపై పరిశోధనలు సాగాలి. రెండేళ్ల క్రితం బొగ్గు సంక్షోభం కారణంగా విద్యుత్ ఉత్పత్తికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో అనేక రాష్ట్రాల్లో తీవ్ర గందరగోళం ఏర్పడింది. తరవాత పరిస్థితి సాధారణ స్థితికి చేరుకునా...నేటికీ నిరంతర విద్యుత్ అన్నది లేదు. ఎపిలో కూడా విద్యుత్ కష్టాలు ముందు నుంచీ ఉన్నాయి. అయితే తెలంగాణ మినహా దేశంలో ఎక్కడా నిరంతర విద్యుత్ సరఫరాకు భరోసా ఉన్న పరిస్థితి కానరావడం లేదు. తెలంగాణలో మాత్రమే నిరంతర విద్యుత్‌తో ప్రజల్లో భరోసా ఉంది. కరెంట్ కోతలు అన్న పదం లేకుండా విద్యుత్ అందుతోంది. మన నిత్య జీవితంలో అతి ముఖ్యమైన వనరు విద్యుత్తు అన్నది గుర్తించాలి. ఇది లేకుంటే ఏరంగం కూడా ముందుకు సాగదు. అభివృద్ధికి అతిపెద్ద వనరుగా ఉన్న విద్యుత్‌పై భవిష్యత్ ప్రణాళికలు అవసరం. విద్యుత్ రంగాన్ని కేంద్రం తన ఆధీనంలోకి తీసుకోవాలని చూస్తున్న వేళ ఇలాంటి సంక్షోభానికి కారణాలను కేంద్రం అద్యయనం చేయాలి. థర్మల్ పవర్ స్టేషన్లలో బొగ్గు నిల్వలు నిరంతర సమస్యగా మారింది. తాజాగా ఆదానీ ఆధీనంలో బొగ్గు గనులు ఉన్నాయని, వాటినే కొనుగోలు చేయాలని మోడీ ప్రభుత్వం ఒత్తిడి చేస్తోందని ఇప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఆరోపిస్తోంది. గతంలో సంక్షోభం కారణంగా మహారాష్ట్రలోని 13 బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు తాత్కాలికం గా మూతపడిన సంగతి తెలిసిందే. పంజాబ్ సహా అనేక రాష్ట్రాలు విద్యుత్ సరఫరాపై ఆందోళన వ్యక్తం చేసాయి. ఇప్పటికే అనేకమార్లు కేంద్రంబొగ్గు నిల్వలపై సమీక్ష నిర్వహించింది. దేశంలో బొగ్గు కొరత లేదని, అన్ని ప్లాంట్లకు బొగ్గు వేగంగా సరఫరా అవుతోందని ప్రకటించినా..మున్ముందు ఈ సమస్య మరింత పెరిగే ప్రమాదం లేకపోలేదు. కోల్ ఇండియా నుంచి వేగంగా బొగ్గు ఉత్పత్తి కావడమే కాకుండా వేగంగా సరఫరా కూడా చేస్తున్నా..ఈ నిల్వలు ఎంతకాలమన్నది కేంద్రం ఆలోచన చేయాలి. బొగ్గుగనులు అధికంగా ఉన్న చత్తీస్‌గడ్, జార్ఖండ్‌లో కూడా నిరంతర ఉత్పత్తి సాధ్యం కావడం లేదు. మరోవైపు థర్మల్ స్టేషన్ల కారణంగా పర్యావరణ సమస్యలు కూడా వస్తున్నాయి. నిజానికి 130 కోట్ల జనాభా ఉన్న మన దేశంలో సహజవనరులను వినియో గించుకోవాలన్న బలమైన సంకల్పం రావడం లేదు. అలాగే నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అయ్యేలా డిమాండ్‌కు తగ్గ విద్యుత్‌ను కూడా ఉత్పత్తి చేసుకోలేక పోతున్నాం. దీనిపై ఇప్పటికే ఆలస్యం అయ్యింది. థర్మల్ విద్యుత్తు ఖర్చుతో కూడుకున్నది కూడా కావడంతో పాటు..వనరుల కొరత ఏర్పడుతోంది. ఈ క్రమంలో తక్షణం సౌర విద్యుత్‌పై దృష్టి సారించాలి. పెద్ద ఎత్తున సౌర విద్యుత్ ఉత్పత్తికి గల అవకాశాలను పరిశీలించి.. ఇందుకు ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. దేశంలో బహుముఖ అనుసంధానమే లక్ష్యంగా చేపట్టిన గతిశక్తితో రాబోయే 25 ఏళ్ల భారతావనికి పునాది పడిందని ప్రధాని మోదీ చెప్పిన వేళ...సౌర విద్యుత్‌ను కూడా ఒక టాస్క్‌గా తీసుకోవాలి. 16 మంత్రిత్వ శాఖల సమన్వయంతో చేపట్టే ఈ కార్యక్రమం ద్వారా రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల ముఖచిత్రం సమూలంగా మారనుందని ప్రధాన తెలిపారు. రూ.100 లక్షల కోట్లతో అమలు చేసే 'పీఎం గతిశక్తి.. నేషనల్ మాస్టర్‌ప్లాన్ ఫర్ మల్టీమోడల్ కనెక్టివిటీ' కార్యక్రమానికి ప్రధాని శ్రీకారం చుట్టారు. ఇందులో సౌరవిద్యుత్ లాంటి వ్యవస్థలను కూడా తీసుకుంటే మంచిది. పీఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్' 21వ శతాబ్దిలో భారతదేశానికి నూతన ఉత్తేజాన్ని అందిస్తుందని ప్రధాని మోదీ వివరించారు. ప్రగతి కోసం పని, ప్రగతి కోసం సంపద, ప్రగతి కోసం ప్రణాళిక, ప్రగతికే ప్రాధాన్యం.. ఇదే ఈనాటి మంత్రమని ఆయన విశ్వసిస్తున్న వేళ ప్రస్తుత విద్యుత్ సంక్షోభానికి శాశ్వత పరిష్కారం చూపగలగాలి. బహుళ సమస్యలను పరిష్కరించడంతోపాటు కీలక మౌలిక వసతుల ప్రాజెక్టుల భాగస్వాముల కోసం 'గతిశక్తి'ని తీసుకొచ్చామని ప్రకటించారు. దీనిద్వారా వివిధ శాఖలు, విభాగాలు ఇతర రంగాలతో సంప్రదింపుల ద్వారా తమ ప్రాజెక్టుల ప్రాధాన్యాన్ని నిర్ణయించు కోగల అవ కాశం లభిస్తుంది. వివిధ మంత్రిత్వ శాఖలు తమ ప్రాజెక్టు ప్రణాళికలను రూపొందించుకోవడంలో జాతీయ బృహత్ ప్రణాళిక తోడ్పాటునిస్తుం దన్నారు. 200కిపైగా అంచెలు గల విశ్లేషణాత్మక అంతరిక్ష ఉపకరణాల ఆధారిత గణాంకాలన్నింటినీ ఈ ప్రణాళిక అందుబాటులోకి తెస్తున్న వేళ విద్యుత్ ఉత్పత్తికి.. నిరంతర విద్యుత్‌కు గల అన్ని అవకాశాలను చర్చించాలి. నిపుణులతో సంప్రదిం చాలి. విద్యుత్ రంగ ప్రముఖులను పిలిచి చర్చించాలి. అప్పుడే రానున్న రోజుల్లో ఈ సంక్షోభాన్ని నివారిం చుకోగలం. అలాగే అన్ని రాష్ట్రాల్లో లభ్యత ఉన్న వనరులను పరిశీలించాలి. సౌర విద్యుత్‌కు ఉన్న అవకా శాలను పెద్ద ఎత్తున అధ్యయనం చేయాలి. దీనివల్ల అన్ని శాఖలు, విభాగాలకు అన్ని ప్రాజెక్టులపై అవగాహ న పెరుగుతుంది. తద్వారా ఆయా ప్రాజెక్టులను సకాలంలో, సమగ్రంగా పూర్తి చేసేందుకు వీలుంటుంది.ఈ దిశగా సత్వర చర్యలకు ఉపక్రమించాలి. అప్పుడే రానున్న రోజుల్లో మనకు విద్యుత్ ఉత్పత్తికి విఘాతం రాదు. ఇందుకు సత్వర కార్యాచరణ దిశగా కేంద్రం అడుగులు వేయాలి. సౌర విద్యుత్ పర్యావరణహితం కూడా కాగలదు. ఇప్పుడున్న సౌరవిద్యుత్ విధా నంలో లోపాలను గుర్తించి పరిశోధనలకు పెద్దపీట వేయాలి. ఐఐటిలు, ఇతర విద్యాసంస్థలు, సౌరవిద్యుత్‌పై ప్రయోగాలను పెంచేలా చేయాలి. లా చేసి సౌర విద్యుత్ పెంపునకు గల అవకాశాలను గుర్తించాలి. అప్పుడే దేశ విద్యుత్ అవసరాలు తీరుతాయి. ఇంధన కొరత తీరుతుంది.



## తల వంచని వీరుడు...
# అలుపెరుగని యోధుడు తాంతియా

### ఏప్రిల్ 18...తాంతియా తోపే వర్ధంతి

తాంతియా తోపే గా ప్రసిద్ధి చెందిన మరాఠా నాయకుడు రామచంద్ర పాండురంగ తోపే ధైర్యవంతుడైన స్వాతంత్ర్య సమర యోధుడు. తాంతియా తోపే ప్రథమ భారత స్వాతంత్ర్య సమరం 1857 భారత తిరుగు బాటులో ప్రముఖ పాత్ర వహించాడు. అధికారిక సైనిక శిక్షణ లేనప్పటికీ, తాంతియా టోపే అత్యు త్తమ, అత్యంత ప్రతిభావవంతమైన తిరుగు బాటుకు జనరల్‌గా వ్యవహ రించాడు. తాంతియా అంటే కమాండింగ్ అధికారి అని అర్థం. పేరుతో తోపేగా పెనవేసుకు పోయింది.

తాంతియా తోపే (16 ఫిబ్రవరి 1814- 18 ఏప్రిల్ 1859) అసలు పేరు రామచంద్ర పాండిరంగ తోపే.. రామచంద్ర పాండిరంగ యావల్క ర్‌గా మరాఠీ దేశస్థ బ్రాహ్మణ కుటుంబంలో నాసిక్ సమీపంలోని యోలా పట్టణంలో జన్మించాడు. పాండు రంగరావు తోపే, రుఖ్మా బాయి దంపతులకు ఏకైక కుమారుడు. మరాఠా సమాఖ్య మాజీ పేష్వా (పాలకుడు) బాజీ రావు, ఆయన దత్తపుత్రుడు నానా సాహెబ్ తిరుగుబాటులో కీలక పాత్ర పోషించారు.

1851లో లార్డ్ డల్హౌసీ నానా సాహిబ్‌కు ఆయన తండ్రి పెన్షన్‌ను రద్దు చేయడంతో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా తాంతియా మొదటి పోరాటం ప్రారంభించాడు. మే 1857లో నానా సాహిబ్ అధికారాన్ని స్థాపించాడు. గ్వాలియర్‌ను ఆక్రమించడానికి రాణి లక్ష్మీ బాయితో చేరడానికి కల్పికి మారాడు. కాన్పూర్ ను ఆంగ్లేయుల నుండి హస్తగతం చేసుకున్న తర్వాత ఝాన్సీ రాణి లక్ష్మీభాయితో చేతులు కలిపాడు. ఆమెతో కలిసి గ్వాలియర్ నగరాన్ని స్వాధీనం చేసుకున్నాడు. గ్వాలియర్ దళం మద్దతుతో నానా సాహిబ్‌ను పీష్వాగా ప్రకటించాడు. తన స్థానాన్ని సుస్థిరం చేసుకునే ముందు అతను హ్యూ హెన్రీ రోస్, 1వ బారన్ స్ట్రాత్‌నైర్న్ చేతిలో ఓడిపోయాడు. అయితే యుద్ధంలో రాణి లక్ష్మీ బాయి మరణించింది. తర్వాత బ్రిటిష్ వారు గ్వాలియర్ లో తమ పాలనను విస్తరించారు. యుద్ధంలో ఓటమి బ్రిటీష్ వారితో పోరాడటానికి భారీ శక్తిని సృష్టించడానికి దారితీసింది. తోపే భారతదేశం లోని అనేక కోటలను స్వాధీనం చేసుకోవడంలో విజయం సాధించాడు. కల్పిలో ఆయుధాల తయారీ కేంద్రాన్ని స్థాపించాడు. గ్వాలియర్ యుద్ధంలో ఓడిపోయిన తర్వాత నర్మదా ప్రాంతాలలో, ఖాందేష్, రాజస్థాన్‌లలో విజయ వంతమైన గెరిల్లా పోరాటాన్ని ప్రారంభించాడు. బ్రిటీష్ వారికి వనరుల కొరత ఉందని తెలుసు



కున్న అతను దానిని సద్వినియోగం చేసుకుని, తన విప్లవ కార్యకలా పాల్లో పాలు పంచుకుంటూ మొత్తం 150 యుద్ధాలు చేశాడు.

బ్రిటిష్ వారు పరోన్ అడవిలోని తన శిబిరంలో నిద్రిస్తున్నప్పుడు తోపేకు నమ్మకమైన స్నేహితుడు నార్వార్ చీఫ్ మాన్ సింగ్ చేసిన ద్రోహం వల్ల పట్టుబడి, శివపురికి తీసుకెళ్ల బడ్డాడు. ఏప్రిల్ 18, 1859న ఉరిశిక్ష విధించ బడగా, తోపే తనపై వచ్చిన ఆరోపణలను అంగీకరిం చాడు. తోపే జ్ఞాపకార్థం మధ్య ప్రదేశ్‌లోని శివపురి పట్టణంలో ఆయనను ఉరితీసిన ప్రదేశంలో తాంతియా తోపే విగ్రహం ఉంది.

# నిర్లక్ష్యపు నీడలలో శాతవాహనుల తొలి రాజధాని

### ఏప్రిల్ 18...అంతర్జాతీయ చారిత్రక కట్టడాల దినోత్సవం

అవిభక్త కరీంనగర్ జిల్లాకు 50 వేల సంవత్సరాలకు పూర్వపు చరిత్ర ఉంది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు , శాత వాహనుల మొట్ట మొదటి రాజవంశం, ఆదీ మహా రాష్ట్రలోని పైఠానో లేక నాసిక ప్రాంతమో అనుకుంటే కాదని, అంతకు ముందే వీరు ఆంధ్రులని, కరీంనగర్ జిల్లా నే వారి మూల పురుషులకు ఆవాస స్థానమని, చారిత్రక పరిశోధనలు స్పష్టం చేశాయి. శాతవాహన వంశానికి మూలపురుషుడు అని భావింపబడే శ్రీముఖుడు కోటి లింగాలను రాజధానిగా చేసుకుని పాలించాడని స్పష్టం అయినాక, ఆయన నాణేలు కోటిలింగాలలో లభ్యమైనాక చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. జిల్లా కేంద్రమైన కరీంనగర్ కు 65 కి.మీ .ల, ధర్మపురి క్షేత్రానికి 19 కి.మీ.ల దూరాన వెల్గటూర్ మండలం లోని గోదావరి, పెద్దవాగు సంగమ స్థాన మందుగల కోటిలింగాల లోని పుట్ట కోట గోడలు (పూర్వపు కోటలు) ఆంధ్రదేశ పాలకులైన శాతవాహనుల తొలి రాజులకు ఆటపట్టయినవి.



ఆంధ్రుల తొలిరాజుగా పురాణాలలో వర్ణించ బడిన శ్రీముఖ చక్రవర్తి నాణాలను , కప్పారావు పేట సమీపాన, ధర్మపురి వాస్తవ్యులు ప్రముఖ చారిత్రక పరిశోధకులు, పురావస్తు శాఖలో ఎపిగ్రాఫిక్ అసిస్టెంట్ (శాసన వ్యాఖ్యాత)గా పనిచేస్తూ మరణించిన సంగనభట్ల నరహరి శర్మ సేకరించి, పురావస్తు శాఖకు అప్పగించడంతో, ఈ ప్రాంత ప్రాశస్త్యం వెలుగు చూడ గలిగింది. శాతవాహన కాలానంతర మైనట్టి వారికి ఉద్యోగ చెందిన "మహా తలవర, మహా సేనాధిపతిపతిస" అను నాణెములు ఇచ్చట లభించినవి. విదిశా నగరమును కేంద్రముగా ఏలిన చివరి శుంగ రాజుల నాణెములు లభింపగా, వాటిపై బ్రాహ్మీ లిపిలో "రజోగోబదస, రజో సమగోపస" అని వ్రాసి ఉన్నవి. శుంగుల అనంతరం మగధను ఏలారని పురాణాలలో పేర్కొనిన కాణ్వ రాజుల నాణెములు కూడా లభించాయి. వీటి ఆధారంగా పురాణములందు పేర్కొన్నట్లు, మగధ రాజ్యమును మౌర్యుల అనంతరం శృంగులు, కాణ్వులు పిదప ఆంధ్రులు వరుసగా పాలించినట్లు తార్కాణం ఇచ్చు చున్నదని పురావస్తు శాఖ మాజీ డైరక్టర్ పుచ్చా వాసుదేవ పరబ్రహ్మ శా స్త్రీ సోదాహరణంగా నిరూపించారు. వీటిలో కొన్ని కోటిలింగాల పొలములలో బ్రాహ్మీ లిపి లోని శిలా ఫలకాలు వెలుగు చూశాయి. ఇచట లభించినట్లు అపు రూప నాణెములు వేరెచ్చటా లభించని కారణంగా , కోటిలింగాల శాతవాహనుల తొలి రాజధాని అని, పరిసర ప్రాంత కేంద్ర స్థానమని స్పష్టమైంది. కోటిలింగాలలోనే నరహరిశర్మ పంచమార్క్ నాణేలు , ఇతర అపు రూప నాణేలు సేకరించి పురావస్తు శాఖకు హస గతం చేశారు. వానిలో "రజో శాతవాహ , రజో సాతకంనిస" ఆని బ్రాహ్మీ లిపిలో వ్రాయ బడింది. లిపి ప్రకారం శ్రీముఖుని కన్నా ఇవి ప్రాచీనమైనవి.

సహజంగా ఉండవలసిన ఉజ్జయిని చిహ్నం వీటిలో లేదని నరహరి పరిశోధనలో పేర్కొన్నాడు. శాతవా హన కాలపు పొరల్లో అనేక శాతవాహన నాణేలు లభించాయి.



-ఆర్కె సంగనభట్ల
9440595494

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాక్చ రిత్రకు నిలువెత్తు నిలువుటద్దంగా నిలిచి, శాతవాహనుల తొలి రాజ ధానిగా చరిత్ర పుటలకెక్కి, జిల్లా సంతరించుకున్న జిల్లా చరిత్ర గతినే మార్చి, విశేష ప్రాధాన్యత కోటిలిం గాల ఒడ్డు, గోదావరి నీటి వల్ల నానాటికీ కోతకు గురవు తున్నది.

పర్యాటక శాఖ ఈ గ్రామంపై చాలా కాలం చిన్నచూపే చూసింది. గతంలో చాలా సందర్భాలలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రముఖ పర్యాటక స్థలంగా తీర్చిదిద్ద గలమని ఇచ్చిన హామీలు, చేసిన ప్రకటన – నీటి మూటలు గానే మిగిలి పోయాయి. జిల్లాకు చెందిన కేంద్ర, రాష్ట్ర సాయి నాయకులు, ఉన్నతాధికారులు, చారిత్రక విషయాసక్తులైన వ్యక్తులు, రాష్ట్ర చరిత్రలో ప్రధాన ప్రదేశమైన కోటిలింగాలలో ప్రత్యేక అభివృద్ధి పనులు, ప్రాచీన చారిత్రక అవశేషాల సంరక్షణా చర్యలను చేపట్ట డంపై, నిర్ణయాత్మక కార్యక్రమాలను చేపట్టడంలో ఆలసత్వాన్నే ప్రదర్శిం చారు.

అపురూప నాణేలు లభ్యమైన కోటిలింగాల గ్రామం ఖాళీ అయితే, త్రవ్వకాలకు మరింత సానుకూలత ఉండగలదనే ప్రతిపాదన అందుకున్న రాష్ట్ర పురావస్తు శాఖ డైరెక్టర్ చెన్నారెడ్డి అందుకు సానుకూలంగా స్పందించి, కోర్ కమిటీ నిర్ణయాన్ని అనుసరించి తవ్వకాలు జరిపేలా కృషి సల్పగలమని ప్రకటించి నామ మాత్రపు తవ్వకాలు చేపట్టి చేతులెత్తేయడం జరిగింది. శ్రీశైలం ప్రాజెక్టు ముంపుకు గురికాకుండా ఆలంపూర్ లో నిర్మించినట్లు, కోటిలింగాల పరిరక్షణ గోడలు నిర్మించాలనే ప్రతిపాదన చాలా కాలంగా కాగితాలకే పరిమిత మైంది. గతంలో నాటి సంబంధిత మంత్రి పొన్నాల లక్ష్మయ్య వద్ద ప్రతిపాదనలు ఉన్నా, పట్టించు కోలేదు. తెరాస ప్రభుత్వ సంబంధిత. గత కార్యదర్శి వెంకటేశం దర్శించి, తగు చర్యలు తీసుకునేందుకు సానుకూలత వ్యక్తం చేశారు. ఇలా ఉంటే తెరాస ప్రభుత్వంలో ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ చీఫ్ విప్ గా చేరాక, ఆయన చొరవ కృషి, కృత నిశ్చయం ఫలితంగా, పర్యాటక శోభను సంతరింప చేయాలనే తపన కారణంగా, 2018 జనవరి ఆరవ తేదీన నాటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్, చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ ల చేతుల మీదుగా రెండు బోట్లను ప్రారంభించారు. 50 సీట్ల కెపాసిటీతో "శాతకర్ణి", 25 సీట్లు కెపాసిటీ గల "పులోమావి" తో పాటు 4 సీటర్ల స్పీడ్ బోట్ ను ప్రారంభించారు. మంత్రిగా కొప్పుల ఈశ్వర్ హరిత హెూటల్ ఏర్పాటు, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే పనులు చేపట్టడానికి నిరంతరం శ్రమిస్తూనే ఉన్నారు. అయితే కొప్పుల ఈశ్వర్ కృషికి, సీఎం కేసిఆర్ చేయూతను అందించి, పర్యాటక సంబంధంగా ఎంతో చేయాల్సి ఉంది. రాష్ట్ర చరిత్రతో విడదీయ రాని సహస్రాబ్దుల సంబంధాన్ని కలిగిన అపు రూప చారిత్రక బంధాన్ని తత్సంబంధ ఆధారాలను పరిరక్షించి, గోదావరి వద్ద రక్షణ గోడ నిర్మించి, కోటిలింగాల ఉనికిని కరుమరుగు కాకుండా ఉండ గలందులకు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉన్నాయి.

# ఏ కులం గొప్పది కాదు, ఏ కులం చిన్నది కాదు?

(నిన్నటి సంచిక తరువాయి)

సమర్థించే ప్రాచీన సాహిత్యం గానీ, సిద్ధాంతాలు గానీ, మతాలుగానీ, మత విశ్వాసాలు గానీ, భారత రాజ్యాంగం మౌలిక లక్ష్యాలకు వ్యతిరేకమైనవి.

సంప్రదాయం, కళలు, సంగీతం, పురాణ ఇతిహాసాలు, మత బోధనలు, మత విశ్వాసాలు పేరిట భారత రాజ్యాంగ లక్ష్యాలకు వ్యతిరేకంగా నిత్యం బోధనలు, ప్రచారాలు సాహిత్య సృష్టి సాగుతూనే ఉన్నది. దీన్ని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే ఏ కులం గొప్పది కాదు, ఏ కులం చిన్నది కాదు. అన్ని కులాలు సమానమే.

వర్ణ కుల వ్యవస్థల అంతరాలు, వివక్షలు ఎట్టి పరిస్థితిలోనూ ప్రచారం చేయడానికి వీలులేదు అని బలంగా చెప్పినట్లవుతుంది. అందువల్ల ఇందుకోసం శాంతియుత పద్ధతుల్లో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగ లక్ష్యాలను, అందుకు వ్యతిరేకంగా ఉన్న విశ్వాసాలను గుర్తుచేసి తొలగించుకొని ప్రజాస్వామికంగా మారాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పడం అవసరం.

అందుకు అనువుగా ఆయా విశ్వాసాల్లో, మతాల్లో, సంస్కరణలు కూడా అవసరమవుతాయి. అలాంటి సంస్కరణలు బుద్ధుడు, మహావీరుడు, అశోకుడు, కబీర్, గురునానక్ షిరిడీ సాయిబాబా, మహాత్మా జ్యోతిబా ఫూలే, డా॥ బి.ఆర్. అంబేద్కర్ దాకా ఎందరో సంస్కర్తలు ఎన్నో విషయాలను ప్రచారం చేశారు. వాటిని సమున్నతంగా ముందుకు తీసుకురావడం ద్వారా ప్రజలను అందరూ సమానమే అనే భావన స్థిరపర్చడం జరుగుతుంది. అందుకు వైజ్ఞానిక, శాస్త్రీయ అంశాలు, ప్రేమ, కరుణ, శాంతియుత సహజీవనం వంటివి ఎంతో ఉపయోగ పడతాయి.

3. భారత రాజ్యాంగం ఆర్టికల్ 15

ఆర్టికల్ 15 ద్వారా రాజ్యాంగం మత, జాతి, రేస్, కులం, లైంగికత లేదా పుట్టిన ప్రదేశం పేరిట విచక్షణలను నిషేధిస్తుంది.

15. Prohibition of discrimination on grounds of religion, race, caste, sex or place of birth (మత, జాతి, కుల, లింగ, జన్మస్థానం కారణంగా చూపే వివక్షత నిషేధించబడింది.)

1.మత, జాతి, కుల, లింగ, జన్మస్థానం కారణంగా రాజ్యం పౌరుల పట్ల వివక్షతను చూపరాదు.

2.మత, జాతి, కుల, లింగ, జన్మస్థానం కారణంగా ఏ పౌరుడూ ఏ విధమైన అనర్హతలకు, బాధ్యతలకు, ప్రతిబంధకములకు గురి చేయబడరాదు.

ఎ) ప్రత్యేకంగా ప్రజలందరూ ఉపయోగించే షాపులు, హోటళ్ళు, విశ్రాంతి, వినోద గృహాలు స్థలాలు అనుభవించుటయందు

బి) సర్వజనుల ఉపయోగార్థం అంకితమైన పాక్షికంగా కానీ, పూర్తిగా కానీ రాజ్య నిధులతో నిర్వహింపబడుతున్న బావులు, చెఱువులు, స్నానఘట్టాలు, రహ దారులు, విహారస్థలాలు వీటి అనుభవంలో ఏ వ్యక్తిని అభ్యంతర పరచరాదు.

3.అయినప్పటికీ ఈ ఆర్టికల్‌లోని అంశాలు ఏవీ స్త్రీలకు మరియు పసివారి సంక్షేమం కొరకు ప్రత్యేక రక్షణలను ఏర్పరుచుటయందు రాజ్యానికి ఉన్న అధికారానికి అడ్డురావు.

4. ఈ ఆర్టికల్‌లోని అంశములు ఏవీ మరియు ఆర్టికల్ 29 క్లాజ్ (2)లోని అంశములు షెడ్యూల్డ్ కులాల వారికి, షెడ్యూల్డ్ తెగల వారికి మరియు సాంఘికంగాను విద్యలోను



వెనుకబడిన ఇతర తరగతుల వారికి ప్రత్యేక రక్షణలను ఏర్పర్చటానికి రాజ్యానికి ఉన్న అధికారానికి అడ్డురావు.

5. పైన ఉదహరించిన అంశాలు ఏవీ షెడ్యూల్ కులాల వారికి, షెడ్యూల్డ్ తరగతుల వారికి, మరియు వెనుకబడిన తరగతుల వారికి విద్యావకాశాలలో కల్పించు రక్షణలను ప్రైవేట్ విద్యా సంస్థలలో, అవి ప్రభుత్వం చేత సహాయం పొందుతున్న లేక పొందనివైనా, ఏర్పరచుటయందు రాజ్యానికి ఉన్న అధికారానికి అడ్డురావు. అయితే, ఈ అధికారం అల్ప సంఖ్యాక వర్గాలు ఏర్పరచుకొను సంస్థలకు వర్తించదు.

వివరణ: 15 ఆర్టికల్‌లోని 4వ పాయింట్ (15.4) అనుసరించి బీసీలకు రిజర్వేషన్లు, ప్రత్యేక పథకాలు మొదలైన వాటికి రక్షణ కల్పించడం జరిగింది. (15.4ఎ) అనుసరించి ఎస్సీలకు, ఎస్టీలకు ఉద్యోగాల్లో ప్రమోషన్లు కూడా రిజర్వేషన్లు ప్రవేశపెట్టడం జరిగింది. ఆర్టికల్ 46 ఇందుకు ప్రాతిపదికనిచ్చింది. తమిళనాడు ఉద్యమాల వల్ల ఒకటవ రాజ్యాంగ సవరణతో 15.4, 16.4 ఆర్టికల్స్ చేర్చబడ్డాయి.

**బీసీ రిజర్వేషన్లకు సంబంధించి 15.4, 16.4 ఆర్టికల్స్ చారిత్రక ప్రాధాన్యత:**

మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా 15.4, 16.4 ఆర్టికల్ క్లాజ్, చేర్చడంలో 9వ షెడ్యూల్‌లో 76వ రాజ్యాంగ వసరణ ద్వారా చేర్చడంలో తమిళనాడు రిజర్వేషన్ ఉద్యమాలు ద్రవిడకజగం, డిఎంకే, అన్నాడిఎంకే, దక్షిణాది రాష్ట్రాల ఉద్యమాల ప్రభావం ఎంతో ఉంది. ముఖ్యంగా జస్టిస్ పార్టీ, అదే ఆ తర్వాత పేరు మార్చుకుని ద్రవిడ కజగంగా కొనసాగిన ఉద్యమానికి పెరియార్ రామస్వామి నాయకర్ నాయకత్వం అందించారు. అలా రిజర్వేషన్లను న్యాయస్థానం ద్వారా అడ్డుకోకుండా చేయడంలో పెరియార్ రామస్వామి నాయకత్వంలో సాగిన ఉద్యమాలతో 15.4, 16.4 ఆర్టికల్స్ చేర్చారు. 1951లో చెంపకం దొరై రాజన్ మెడికల్ సీట్లలో రిజర్వేషన్‌ను వ్యతిరేకిస్తూ వేసిన కేసులో మద్రాసు హైకోర్టు రిజర్వేషన్లు ప్రాథమిక హక్కులకు భిన్నమని రిజర్వేషన్లను కొట్టివేయడం జరిగింది. దాంతో ఉద్యమాలు పెల్లుబికాయి. మొదటి రాజ్యాంగ సవరణతో 15.4, 16.4 ఆర్టికల్స్ చేర్చడం జరిగింది.

ఇలా భారత రాజ్యాంగంలో అంబేద్కర్ న్యాయశాఖా మంత్రిగా రిజర్వేషన్ల రక్షణ కోసం పకడ్బందీగా అమలు జరపడానికి తమిళనాడు ఉద్యమాలు, పెరియార్ రామస్వామి నాయకుల కృషి మరువలేనిది. ఆ తర్వాత రాంమనోహర్ లోహియా, బి.పి. మండల్‌ల కృషి ముందుకు సాగింది.

ప్రభుత్వ విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు సరిగ్గా అమలు జరిగితే సుప్రీంకోర్టు పరిమితిలో పేర్కొన్నట్టు కనీసం 50 శాతం మేరకు రిజర్వేషన్ల ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలు అన్ని రంగాల్లో, అన్ని స్థాయిల్లో ఉండాలి. దీనికి అదనంగా జనరల్ కేటగిరిలో ఎన్నికైన బీసీ, ఎస్సీ, ఎస్టీల నుండి కనీసం 6 శాతం ఎంపికైనా మొత్తం 56–60 శాతం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యావంతులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలనుండి ఉండాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో, ప్రభుత్వ సంస్థల్లో ఈ మేరకు బ్యాక్‌లాగ్ పోస్టులు, సూపర్ న్యూమరీగా సృష్టించి నింపడం అవసరం. రిటైరైన పోస్టులను అనుసరించి వాటిని క్రమబద్ధీకరించవచ్చు. ప్రయివేటు రంగంలో కూడా రిజర్వేషన్లను తప్పనిసరి అందుకోవడానికి మూడు మార్గాలు.

(ఇంకా ఉంది)



- బి ఎస్ రాములు
బీసీ కమిషన్ మాజీ చైర్మన్
8331966987



# అమర్‌నాథ్ యాత్రకు రిజిస్ట్రేషన్లు

## జూల్కై 1నుంచి ఆగస్ట్ 31 వరకు యాత్ర

**శ్రీనగర్,ఏప్రిల్17, (ప్రజా మంటలు):** జమ్మూ కాశ్మీర్‌లో 62 రోజుల పాటు సాగే అమర్‌నాథ్ యాత్రకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ సోమవారం ప్రారంభమైందని అధికారులు తెలిపారు. ఈ యాత్ర ఈ ఏడాది జూల్కై 1న ప్రారంభమై ఆగస్టు 31న ముగుస్తుంది. అమర్‌నాథ్‌కు ఉన్న రెండు దారుల్లోనూ ఒకేసారి యాత్ర ప్రారంభం కానుంది. అనంత్‌నాగ్ జిల్లా పహల్గాం మార్గం, గందేర్‌బల్ జిల్లా బల్తాల్ మార్గాల్లో ఒకదాన్ని యాత్రికులు ఎంచుకోవచ్చు. ఈ విషయాలను జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా వెల్లడిరచారు. 13 నుంచి 37 ఏళ్ల లోపు వయసున్న వాళ్లు మాత్రమే ఈ యాత్రలో పాల్గొనాలి. యాత్రికులకు ఆరోగ్య ధృవీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలి. 6 వారాలు లేదా అంతకంటే ఎక్కువ గర్భం ఉన్న స్త్రీలను ఈ యాత్రకు అనుమతించరు. అమర్‌నాథ్ యాత్రను సందర్శించడానికి దేశ నలుమూలల నుండి యాత్రికులు వస్తుంటారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

# యూపిలో శాంతిభద్రతులు అదుపు తప్పాయి

## గ్యాంగ్‌స్టర్ హత్యపై రాజస్థాన్ సిఎం గెహ్లాట్

**జైపూర్,ఏప్రిల్17(ప్రజా మంటలు):** యూపీలో రాజకీయ నేతగా మారిన గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ ఆయన సోదరుడు అష్రఫ్‌ల హత్యలపై రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్ తీవ్రంగగా స్పందించారు. యూపిలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. శనివారం రాత్రి పోలీస్ కస్టడీలో ఉండగా దుండగులు



అతీక్ అహ్మద్ ఆయన సోదరుడు అష్రఫ్‌లను కాల్చిచంపిన ఉదంతంపై రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్ స్పందించారు. శాంతి భద్రతల పరిస్థితి అదుపు తప్పినప్పుడే ఇలాంటి ఘటనలు జరుగుతాయని గెహ్లాట్ వ్యాఖ్యానించారు. యూపీలో ఏం జరుగుతున్నదో దేశం గమనిస్తోందని, శాంతి భద్రతలు సజావుగా లేనప్పుడే ఈ తరహా ఘటనలు చోటుచేసుకుంటాయని అన్నారు. ప్రజలందరి సమక్షంలో ఓ వ్యక్తిని చంపడం సులభమేనని, రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడటం కష్టమని గెహ్లాట్ పేర్కొన్నారు. కాగా, ఉమేశ్‌పాల్ హత్యకేసు నిందితుడు, గ్యాంగ్‌స్టర్, మాజీ ఎంపీ అతీక్ అహ్మద్, అతడి సోదరుడు అష్రఫ్ హత్య నేపథ్యంలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్ విధించింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు భద్రతను కట్టుదిట్టం చేశారు. గ్యాంగ్‌స్టర్ అతీ అహ్మద్ , అతని సోదరుడు అష్రఫ్ అహ్మద్‌ను శనివారం రాత్రి 10 గంటల సమయంలో వైద్యపరీక్షల నిమిత్తం ప్రయాగ్‌రాజ్‌లోని మెడికల్ కాలేజీకి తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో జర్నలిస్టుల్లా వచ్చిన ముగ్గురు వ్యక్తులు వారిపై అతి దగ్గర నుంచి కాల్పులు జరిపారు. దీంతో వారిద్దరు అక్కడికక్కడే మృతిచెందారు.

# రాజస్థాన్‌లో ఘోరరోడ్డు ప్రమాదం

## ట్రక్కును ఢీకొన్న కారు...నలుగురు మృతి

**జయపుర,ఏప్రిల్17(ప్రజా మంటలు):** రాజస్థాన్ రాష్ట్రంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మరణించారు. ధోల్పూర్ పరిధిలోని విష్ణోడా వద్ద వేగంగా వస్తున్న ట్రక్కు కారును ఢీకొట్టింది. ఈ రోడ్డు ప్రమాదంలో నలుగురు




మరణించగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. మృతులు భక్తులని పోలీసులు చెప్పారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించామని పోలీసులు చెప్పారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారని, మృతదేహాలను మార్చురీకి తరలించామని పోలీసులు చెప్పారు. ఆగ్రా నగరం నుంచి కైలాదేవీ దేవాలయం సందర్శనకు వస్తుండగా ఈ రోడ్డు ప్రమాదం జరిగిందని రాజస్థాన్ పోలీసులు వివరించారు.

# లిక్కర్ స్కామ్‌లో దక్కని ఊరట

## సిసిఓడియా రిమాండ్ మే1 వరకు పొడిగింపు


**న్యూఢల్లీ,ఏప్రిల్17, (ప్రజా మంటలు):** ఢల్లీ లిక్కర్ స్కాం కేసులో మనీష్ సిసోడియాకు మరోమారు నిరాశే ఎదురయయింది. బెయిల్‌పై ఎలాంటి ఊరట దక్కలేదు. సిసోడియా జ్యూడిషియల్ రిమాండ్ ను మే 1వ తేదీ వరకు సీబీఐ స్పెషల్ కోర్టు పొడిగించింది. అఢల్లీ లిక్కర్ స్కాంలో మనీష్ సిసోడియా ఈడీ, సీబీఐ కేసుల్లో మనీష్ సిసోడియా జ్యుడీషియల్ కస్టడీ ఏప్రిల్ 17 తో ముగిసింది. సిసోడియాను ఢిల్లీ రౌస్ ఎవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. సీబీఐ కేసులో ఏప్రిల్ 27 వరకు, ఈడీ కేసులో ఏప్రిల్ 29 వరకు సిసోడియా జ్యుడీషియల్ కస్టడీని కోర్టు పొడిగించింది. ఇదే కేసులో రామచంద్ర పిల్కై కస్టడీని మే 1 వరకు పొడిగించింది కోర్టు. ఫిబ్రవరిలో సిసోడియాను సీబీఐ అరెస్టు చేసింది. ఈ కేసులో ఇప్పటికే రెండు చార్జ్ షీట్లు దాఖలు చేసిన ఈడీ త్వరలో



మూడో చార్జ్ షీట్ దాఖలు చేయనుంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మనీష్ సిసోడియా రిమాండ్ రిపోర్టులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పేరును చేర్చింది ఈడీ.

సీబీఐ నోటీసులివ్వడంతో కేజ్రీవాల్ 16న సీబీఐ విచారణకు హాజరయ్యారు. దాదాపు 9 గంటల పాటు కేజ్రీవాల్ ను సీబీఐ విచారించింది. ఎన్ని సార్లు పిలిచినా సీబీఐ విచారణకు హాజరవుతానని కేజ్రీవాల్ చెప్పారు. ఈడీ విచారణ మొత్తం వంద కోట్ల ముడుపుల గురించే విచారణ జరుగుతోంది. ఇప్పటికే ఈ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను కూడా ఈడీ విచారించింది.

# భయపెడుతున్న కరోనా కొత్త వేరియంట్



## అప్రమత్తంగా ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిక

**న్యూఢల్లీ,ఏప్రిల్ 17, (ప్రజా మంటలు):** కరోనా కొత్త వేరియంట్ భయాందోళనకు గురిచేస్తోంది. వివిధ వేరియంట్ల బారిన పడి ఇప్పుడిప్పుడే సాధారణ జీవితానికి తిరిగి వస్తున్న ప్రజలకు మరో కొత్త వేరియంట్ కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. కొవిడ్–19 కొత్త వేరియంట్ ఆర్క్‌చురస్ ప్రపంచ వ్యాప్తంగా చాప కింద నీరులా విస్తరిస్తోంది. కరోనా కొత్త రూపాంతరాన్ని తేలికగా తీసుకోవద్దని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ కొత్త వేరియంట్ గతంలో వచ్చిన వేరియంట్ల కంటే ప్రమాదమని చెప్తున్నారు. ఆర్క్‌చురస్ భారతదేశంతో పాటు..ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లోకి వ్యాపించిందన్నారు. ఇది ఓమిక్రాన్ కంటే ప్రమాదకరమని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఆర్క్ చురస్ స్పైక్ ప్రోటీన్ కారణంగా వేగంగా ప్రజలకు సోకుతుంద న్నారు. కోవిడ్ కొత్త వేరియంట్ ఆర్క్‌చురస్ ఇప్పటివరకు 22 కంటే ఎక్కువ దేశాలలో కనుగొన బడిరదని వార్విక్ యూనివర్సిటీ వైరాలజీ నిపుణుడు ప్రొఫెసర్ లారెన్స్ యంగ్ తెలిపారు. కరోనా నుంచి కోలుకుంటున్నామని సంబరపడిపోవద్దన్నాడు. ఆర్క్ చురస్ రూపంలో మరో ప్రమాదం ముంచుకోస్తోం దన్నాడు. కొత్త వేరియంట్ వచ్చినప్పుడల్లా అది ఎంత ప్రభావవంతంగా ఉంటుందో ముందే గ్రహించాలన్నారు. అయితే దాని సైడ్ ఎఫెక్ట్స్ చూడనంత వరకు దాని సీరియస్ నెస్ అర్థం కాదన్నారు. కొవిడ్–19 కొత్త వేరియంట్ ఆర్క్‌చురస్ (N.1.16)పై ప్రపంచ ఆరోగ్య సంస్థ దృష్టి సారించింది. ఒమిక్రాన్ సబ్ వేరియంట్ల వల్ల చిన్నారుల్లో ఈ లక్షణాలు వెలుగులోకి వచ్చాయని పేర్కొంది. అమెరికా, సింగపూర్, ఆస్ట్రేలియాతో పాటు మరిన్ని దేశాల్లో ఈ వేరియంట్ వల్ల కరోనా కేసుల్లో పెరుగుదల కనిపిస్తోందని చఱ÷న్లక్ష వెల్లడిరచింది. ఈ వేరియంట్ సోకిన వారిలో లక్షణాలు భిన్నంగా ఉండే అవకాశం ఉంది. ఆర్క్‌చురస్ వేరియంట్ సోకిన వారిలో అధిక జ్వరం, దగ్గు, కళ్లు దురదగా ఉండి ఎర్రబడడం లేదా కండ్లకలక లక్షణాలు కనిపిస్తాయి. ఈ వేరియంట్‌లో కళ్లకు సంబంధించి లక్షణాలు విభిన్నంగా ఉండనున్నాయి.

# దేశంలో 60వేలు దాటిన కరోనా కేసులు

## 24 గంటల్లో 27 మంది మృత్యువాత

**న్యూఢల్లీ,ఏప్రిల్17(ప్రజా మంటలు):** దేశంలో కరోనా కేసుల సంఖ్య రోజురోజుకు పెరుగుతూనే ఉంది. గడచిన 24 గంటల్లో 9,111 కొత్త కొవిడ్ కేసులు వెలుగుచూడటంతో దేశంలో ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 60వేల మార్కు దాటింది. దేశంలో సోమవారం నాటి యాక్టివ్ కేసుల సంఖ్య 60,313కు చేరుకుందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ తెలిపింది. రోజువారీ కొవిడ్ పాజిటివిటీ రేటు 8.40 శాతంగా రికార్డు అయింది. దేశంలో ప్రబలిన కరోనా కేసుల సంఖ్యలో 0.13 శాతం యాక్టివ్ కొవిడ్ వైరస్ కేసులున్నాయి. దేశంలో గడచిన 24 గంటల్లో కరోనాతో 27 మంది మరణించారు. గుజరాత్ రాష్ట్రంలో ఆరుగురు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో నలుగురు, రాజస్థాన్, ఢల్లీలలో ముగ్గురు చొప్పున, మహారాష్ట్రలో ఇద్దరు, తమిళనాడు, కేరళ, చత్తీస్ ఘడ్, జార?ండ్, బీహార్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో ఒక్కొక్కరు చొప్పున కరోనా మరణాలు నమోదయ్యాయి. దేశంలో కరోనా వైరస్ వల్ల మొత్తం మరణాల సంఖ్య 5,31,141 కి పెరిగింది. గత 24 గంటల్లో 6,313 మంది కొవిడ్ బారి నుంచి కోలుకున్నారు. కరోనా సోకినా 98.68 శాతం మంది కోలుకుంటున్నారని కేంద్ర ఆరోగ్యశాఖ తెలిపింది. కరోనా వల్ల మరణాల శాతం 1.18 శాతం అని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడిరచింది.

# స్వలింగ సంపర్క వివాహాల గోల వదిలేయండి

## ఇలాంటి పిటిషన్లను ఆమోదించరాదు

## వాటికి చట్టబద్ధత సరికాదన్న కేంద్రం

## సుప్రీంకోర్టుకు తెలియచేసిన కేంద్రం

**న్యూఢల్లీ,ఏప్రిల్17,(ప్రజామంటలు):** స్వలింగ వివాహాలకు చట బద్ధత కల్పించాలంటూ సుప్రీంకోర్టులో దాఖల్కెన పిటిషన్లను కేంద్ర ప్రభుత్వం మరోసారి వ్యతిరేకించింది. ఈ పిటిషన్ల విచారణ అర్హతను ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టులో వ్యాజ్యాన్ని దాఖలు చేసింది. తమను తాము ఉన్నత నాగరికులుగా భావించుకునే కొందరు.. వారి అభిప్రాయా లను సమాజం ఆమోదించాలనే ఉద్దేశంతో ఈ పిటిషన్లు వేశారని కేంద్రం అభిప్రాయపడిరది. ఇలాంటి బంధాలను.. ప్రస్తుతమున్న వివాహ వ్యవస్థతో సమానంగా పరిగణిస్తే అది ప్రతి పౌరుడిపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని కేంద్రం పేర్కొంది. వివాహాలను గుర్తించడం పూర్తిగా చట్టపరమైన అంశమని, దీనికి కోర్టులు దూరంగా ఉండా లని కోరింది. ఇలాంటి వివాహాలకు చట్టబద్ధత కల్పిస్తే వ్యక్తిగత చట్టాలు, సామాజిక విలువల సున్నిత సమతౌల్యత పూర్తిగా దెబ్బ తింటుందని కేంద్రం సుప్రీంకోర్టుకు వివరించింది. స్వలింగ వివా హాల చట్టబద్ధతపై దాఖల్కెన పిటిషన్లపై సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం నుంచి విచారణ జరప నుంది. ఈ నేపథ్యంలో కేంద్రం సోమారం పిటిషన్ దాఖలు చేసింది. అయితే కేంద్రం వ్యాజ్యాన్ని పరిగణనలోకి తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం.. దీనిపై కూడా ఏప్రిల్ 18వ తేదీన విచారణ జరు పుతామని తెలిపింది. సుప్రీంకోర్టులో స్వలింగ వివాహలకు చట్ట బద్ధత కల్పించాలంటూ దాఖల్కెన పిటిషన్లపై 18వ తేదీన విచారణ కొనసాగనుండగా.. ఈలోపు కేంద్రం తన వాదనలను సర్వోన్నత న్యాయస్థానానికి సమర్పించింది. స్వలింగ వివాహం లాంటి కొత్త సామాజిక సంస్థను సృష్టించే ప్రశ్నకు.. కోర్టు తీర్పు సమాధానం ఇవ్వబోదని కేంద్రం వాదించింది. ఇది పూర్తిగా చట్ట పరిధిలో కొనసాగాల్సిన అంశమని, ఆర్టికల్ 246 ప్రకారం సామాజిక సంబంధాలనేవి చట్టపరమైన సిద్ధాంతంలోని భాగమని కేంద్రం సుప్రీం కోర్టుకు గుర్తు చేసింది. స్వలింగ వివాహాన్ని గుర్తించడం వల్ల దేశవ్యాప్తంగా భిన్నమైన వివాహ సంస్థలు అనుభవిస్తున్న ప్రత్యేక హోదా మసకబారుతుందని పేర్కొంది. స్వలింగ వివాహాలకు చట్ట బద్ధత కల్పించాలంటూ దాఖల్కెన పలు పిటిషన్లపై ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఏప్రిల్ 18వ తేదీ నుంచి వాదనలు విననుంది. సీజేఐ డీవై చంద్రచూడ్‌తో పాటు జస్టిస్ ఎస్‌కే కౌల్, రవీంద్ర భట్, హిమా కోహ్లీ, పీఎస్ నరసింహలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టనుంది.

# కాంగ్రెస్‌లో చేరిన మాజీ సిఎం జగదీశ్ షెట్టార్

## ఖర్గే తదితరుల సమక్షంలో పార్టీలో చేరిక

## హస్తసాముద్రికం మారుతుందన్న కాంగ్రెస్ నేతలు

**బెంగళూరు,ఏప్రిల్17, (ప్రజా మంటలు):** కర్ణాటక మాజీ సీఎం జగదీశ్ శెట్టర్ కాంగ్రెస్‌లో చేరారు. ఇప్పటికే ఎమ్మెల్యే పదవి, బీజేపీకి రాజీనామా చేసిన ఆయన.. సోమవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బెంగళూరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్, కాంగ్రెస్ నేతలు రణదీప్ సూర్జేవాలా, సిద్ధరామయ్య సమక్షంలో ఆయన కాంగ్రెస్‌లో చేరారు.

హుబ్బళ్లి–ధార్వాడ్ సెంట్రల్ నియోజకవర్గం నుంచి జగదీశ్‌కు కాంగ్రెస్ తరుపున టిక్కెట్ దక్కే అవకాశం ఉంది. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జగదీష్.. గతంలో కర్ణాటక సీఎంగా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. సీనియర్ నాయకుడన్కెన తనకు బీజేపీ నుంచి టిక్కెట్ వస్తుందని అనుకున్నానని జగదీశ్ శెట్టర్ అన్నారు. కానీ నాకు అది రాలేదని తెలియగానే షాక్‌కు గురయ్యానని తెలిపారు. ఎవరూ తనతో మాట్లాడలేదని.. కనీసం ఒప్పించే ప్రయత్నం చేయలేదని చెప్పారు. తనకు బీజేపీ ఎలాంటి




హావిరీ ఇవ్వలేదని జగదీశ్ శెట్టర్ అన్నారు. అటు జగదీష్ కు పెద్ద పదవిని ఇస్తామని బీజేపీచీఫ్ జేపీ నడ్డా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా హావిరీ ఇచ్చారని కర్ణాటక సీఎం బసవరాజ్ బొమ్మై వెల్లడిరచారు.కర్ణాటకలో మే 10న ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. 13న ఫలితాలు వెల్లడిరచనున్నారు. 224మంది సభ్యులున్న కర్ణాటక అసెంబ్లీలో బీజేపీకి 119మంది, కాంగ్రెస్‌కు 75 మంది, జేడీఎస్‌కు 28మంది సభ్యులుండగా 2సీట్లు ఖాళీగా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రంలో ప్రముఖ లింగాయత్ నాయకుడుగా మాజీ ముఖ్యమంత్రి జగదీష్ షెట్టర్ పేరుగడిరచారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రముఖ నేత అయిన జగదీష్ షెట్టార్ బీజేపీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం సంచలనం రేపింది. బీజేపీని కిందిస్థాయి నుంచి పటిష్ఠం చేసిన తాను ఆ పార్టీని వదిలి కాంగ్రెస్ లో చేరానని షెట్టార్ చెప్పారు.తాను ఆరుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించానని, ఏడోసారి కూడా తాను ఎన్నికల బరిలోకి దిగుతానని జగదీష్ షెట్టార్ ప్రకటించారు. సీనియర్ నాయకుడ్కెన తనకు ఈ సారి బీజేపీ టికెట్ ఇవ్వకపోవడంపై తాను దిగ్భ్రాంతి చెందానని, తనను బీజేపీ నేతలు ఎవరూ కలవలేదని షెట్టార్ చెప్పారు. ఏప్రిల్ 11వతేదీన బీజేపీ ఇన్ చార్జ్ తనకు ఫోన్ చేసి పిల్లాడిలా తనతో మాట్లాడారని షెట్టార్ ఆరోపించారు. దీంతో తాను డీకే శివకుమార్, సిద్ధరామయ్య, సూర్జేవాలా, ఎంబీపాటిల్ ను సంప్రదించానని వారు తనను ఆహ్వానించడంతో మనస్ఫూర్తిగానే కాంగ్రెస్ పార్టీలో చేరానని జగదీష్ చెప్పారు. జగదీష్ చేరికతో కాంగ్రెస్ పార్టీలో కొత్త ఉత్తేజం వచ్చిందని, వివాదాలకు దూరంగా ఉండే షెట్టార్ వల్ల కాంగ్రెస్ పార్టీకి మరిన్ని స్థానాలు గెల్చుకుంటుందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించారు. షెట్టార్ చేరికతో కాంగ్రెస్ పార్టీకి కొత్త చరిత్ర పునరావృతం అవుతుందని, తమ పార్టీకి 150 సీట్లు లభిస్తాయని కాంగ్రెస్ ఎంపీ రణదీప్ సింగ్ సూర్జే వాలా ట్వీట్ చేశారు.

## న్యాయవాదుల సంఘం నూతన అధ్యక్షుడిగా పుప్పాల లింబాద్రి

**మెట్ పల్లి ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** మెట్ పల్లి న్యాయవాదుల సంఘం నూతన అధ్యక్షుడిగా పుప్పాల లింబాద్రి ఘనవిజయం సాధించినట్లు హార్డ్ హాకు కమిటీ నిర్వాహక ఎన్నికల అధికారులు రాజ్ మహమ్మద్, మగ్గిడి వెంకట నరసయ్య వడ్డేపల్లి శ్రీనివాసన్, మగ్గిడి నరసయ్య, హరి భూషణ్, నల్ల రాజేందర్, పత్రిక



విలేకరులతో తెలిపారు. ఎన్నికల్లో అధ్యక్షుడిగా పుప్పాల లింబాద్రి 14 ఓట్లతో ప్రత్యర్థి అలల సత్యనారాయణ పై గెలిచినట్టు ఎన్నికల అధికారులు వడ్డేపల్లి శ్రీనివాస్, వెంకట నరసయ్య రాజ్ మహమ్మద్ తెలిపారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా తెడ్డు ఆనంద్, జాయింట్ సెక్రటరీగా కోట రాజిరెడ్డి, జూనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు గాజే రఘు, మన్నె గంగాధర్, మాసం రాజ్ కుమార్ గెలిచినట్లు తెలిపారు. వీరి ఎన్నిక పట్ల పలువురు న్యాయవాదులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు లింబాద్రి మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమానికి పాటుపడతానని బార్ అసోసియేషన్ కొరకు ప్రజాప్రతినిధుల నుండి నిధులు తెప్పించి అభివృద్ధి చేస్తానని తెలిపారు.

## శాతవాహన లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా యాదగిరి శేఖర్ రావు

**కరీంనగర్ ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** తెలంగాణ రికగ్నైటెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు కరీంనగర్ శాతవాహన లయన్స్ క్లబ్ 2023-25 లయనిస్టిక్ ఇయర్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలు లయన్ కోమల్ల రాజేందర్ రెడ్డి పర్యవేక్షణలో జరిగాయి. సెక్రటరీగా మర్రిపల్లి మహేందర్, ట్రెజరర్ గా కోట సత్యం ఎన్నికయ్యారు. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ గా ఇనుగుర్తి రమేష్, వి. జగదీశ్వర చారి, బుర్ర మధుసూదన్ రెడ్డి, ఎన్. ప్రసాద్ రావు,బి. నర్సింగరావు, ఏం. సత్యనారాయణ రావు, రాజేందర్ రెడ్డి, జెసి ప్రకాష్, వి. నరేందర్ రెడ్డి, మేకల అరవింద్, సిహెచ్ రామ్మోహన్ రావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



## నవగ్రహ సహిత ధ్వజ స్థంభ ప్రతిష్టా కార్యక్రమానికి భూమి పూజ

**కోరుట్ల ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** పట్టణం లోని సాయి రాంపురా కాలనీలో గల భక్తాంజనేయ స్వామి దేవాలయంలో మే 20, నుండి ప్రారంభ మయ్యే నవగ్రహ



సహిత ధ్వజ స్తంభ ప్రతిష్ట కు ఈ రోజు దేవాలయ ప్రాంగణంలో వార్డు కౌన్సిలర్ మోర్తాడు లక్ష్మీనారాయణ, ఇబ్రహీంపట్నం ఎంపీడీఓ ప్రభు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమీటి సభ్యులు కంచె కుమార స్వామి, సత్యనారాయణ, రవి, లక్ష్మి నారాయణ, పాయికారీ రవి,కటుకం సునీల్, రాజు, గంగిశెట్టి కృష్ణ, మనోహరా చారి తదితరులు పాల్గొన్నారు.



జనగామ జిల్లాలోని ప్రైవేటు ఫర్టిలైజర్ సీడ్స్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని జనగామ జిల్లా తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ సోమవారం ప్రజావాణిలో వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ శివలింగయ్య కు అందజేశారు.

## హుజురాబాద్ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా కంకణాల భగవాన్ రెడ్డి

**హుజురాబాద్ 17 (ప్రజామంటలు):** హుజురాబాద్ న్యాయవాదుల సంఘం ఎలక్షన్ లో కంకణాల భగవాన్ రెడ్డి అధ్యక్షులుగా ఘన విజయం సాధించారు. ఎలక్షన్ లో భాగంగా కంకణాల భగవాన్ రెడ్డి తన సమీప ప్రత్యర్థైన కదార్ల సాంబమూర్తి పై 33 ఓట్ల సాధించి ఎనిమిది ఓట్ల ఆదిత్యంతో గెలుపొందినారు. కాగా మిగిలిన పోస్టులకు వైస్ ప్రెసిడెంట్ గా యతిపతి అరుణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికవగా ప్రధాన కార్యదర్శిగా కనుకుట్ల శంకర్, ట్రెజరర్ గా సుంకనపల్లి రాము, జాయింట్ సెక్రటరీగా ఇ జైపాల్, లైబ్రరీగా బండి రవీందర్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ గా కొలుగురి సౌమిత్ర, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా వంగల పవన్ కుమార్, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా బొనగిరి కుమార స్వామి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎలక్షన్ ఆఫీసర్స్ తాళ్లపల్లి సాయన్న, నల్ల భూమిరెడ్డి, మరియు ఎస్కే జేమ్స్ తెలిపినారు. ఆనంతరం విజయం సాధించిన అభ్యర్థులతో ఎలక్షన్ త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారం చేయించారు.

## ఎన్ఆర్ఐ పాలసీ డిక్లరేషన్ అందజేసిన ఎన్ఆర్ఐ సెల్ టిపిసిసి కన్వీనర్ డా. షేక్ చంద్ పాషా

**జగిత్యాల ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** ఇందిరా భవన్ ఎంఎల్సి టీ. జీవన్ రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడానికి మాజీ పిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య మరియు మాజీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ వీరిద్దరు ఎంఎల్సి టీ. జీవన్ రెడ్డిని మర్యాద



పూర్వకంగా కలవడానికి విచ్చేసిన వీరిద్దరినీ ఎంఎల్సి టీ. జీవన్ రెడ్డి ని శాలువాతో సన్మానిస్తు అనంతరం ఎన్ఆర్ఐ సెల్ టిపిసిసి కన్వీనర్ డా. షేక్ చంద్ పాషా శాలువాతో సన్మానించి మరియు ఎన్ఆర్ఐ పాలసీ డిక్లరేషన్, కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టో రిపోర్ట్ ను 100 పేజీల ఇమ్మిగ్రేషన్ ఆక్ట్ రూల్స్ అండ్ రేగులషన్ నివేదిక ను వీరిద్దరికీ సమర్పించారు. అనంతరం గతంలో టిఆర్ఎస్ పార్టీ నేటి బిఆర్ఎస్ పార్టీ, ఎన్ఆర్ఐ విక్టిమ్స్ వాళ్ళకి విచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదు. గల్ఫ్ దేశాలతో పాటు విదేశాల్లో మరణించిన వారికి 5 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇస్తామని ముఖ్యమంత్రి కేసిఆర్ హామీ ఇచ్చి, నేటి వరకు వాగ్దానాలు నెరవేర్చుకోలేదు. ప్రభుత్వ భూములు అమ్మి అయినా గల్ఫ్ కుటుంబాలకు ఆదుకుంటాం అన్నా ముఖ్యమంత్రి నేటికీ అడుకొలేదు. ప్రభుత్వ భూములు మాత్రం అమ్మేశారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన వరంగల్ రైతు డిక్లరేషన్ మాదిరిగా ఎన్ఆర్ఐ పాలసీ డిక్లరేషన్ కొరకు జగిత్యాల జిల్లా తర్పున మా నాయకులు ఎంఎల్సి టీ. జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో త్వరలో ఎన్ఆర్ఐ కుటుంబాల తరపున భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి ఎన్ఆర్ఐ డిక్లరేషన్ కొరకు సహకరించారని, కాంగ్రెస్ పార్టీ ప్రతి నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రధాన డిమాండ్స్ కాంగ్రెస్



పార్టీ అధికారంలో వచ్చిన వెనువెంటనే ఇండియన్ హై కమిషన్ వెల్ఫేర్ బోర్డ్ 5 వేళ కోట్లా రూపాయిలు మరియు ఎన్ఆర్ఐ కోర్టు, ఎన్ఆర్ఐ హై కమిషన్, ఎన్ఆర్ఐ పోలీస్, విదేశాల్లో మరణించిన ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా, విదేశాల్లో జైల్లల్లో మగ్గుతున్నవారిని ఇడిపించడానికి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతూ ఈ డిమాండ్స్ నెరవేర్చుకోవాలి అంటే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిగా ప్రజల మధ్యలో ఉంటు ప్రజా సమస్యల మీద పోరాటం చేసి, ప్రజలను కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే ఎన్ఆర్ఐ లను ఎలాంటి సమస్యలు ఉన్న హెల్ప్ లైన్ ను ప్రతి మండల్లో కార్యాలయం ఏర్పాటు చేస్తాము. ఇది నివేదికలో అన్నారు టిపిసిసి రాష్ట్ర ఎన్ఆర్ఐ అధ్యక్షులు బి. ఎం. వినోద్ కుమార్ సహకారంతో టిపిసిసి ఎన్ఆర్ఐ కన్వీనర్ డా. షేక్ చాంద్ పాషా న్యాయ పోరాటం తో ప్రభుత్వం పై వుజ్జిమిస్తం. మాజీ మున్సిపల్ చైర్మన్ గిరీ నాగభూషణం, టౌన్ ప్రెసిడెంట్ నేహాల్, జిల్లా ప్రెసిడెంట్ మధు, ఇతర కాంగ్రెస్ నాయకులు.

## గుండెపోటుతో పాత్రికేయుడు శ్రీనివాస్ మృతి

- సంతాపం ప్రకటించిన జగిత్యాల ప్రెస్ క్లబ్

**జగిత్యాల ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** ప్రజాసాక్షి దినపత్రిక జగిత్యాల రిపోర్టర్ వడ్లకొండ శ్రీనివాస్ (45) సోమవారం గుండెపోటుతో మృతిచెందారు. గత కొన్ని సంవత్సరాల నుండి శ్రీనివాస్ పాత్రికేయ వృత్తిలో పనిచేస్తున్నారు. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్ కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎన్నం కిషన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ తిరునగరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ద్యావర సంజీవరాజు శ్రీనివాస్ మృతి పట్ల సంతాపం వెలిబుచ్చారు. ఆయన ఆకస్మిక మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి, శ్రీనివాస్, సంజీవరాజులు మాట్లాడుతూ.... పాత్రికేయునిగా శ్రీనివాస్ అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్. జయపాల్, ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు గుర్రం చంద్ర శేఖర్, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు కళాశ్రీ గుండేటి రాజు, రవీందర్ రావు, కాంతారావు, శ్రీనివాస్ రావు, మాకు రాజలింగం, చింత రోజ, ఆముద లింగారెడ్డి, శ్రీనివాస్, మానే రవీందర్, మహేంద్రనాథ్, సాగర్, పెండెం మహేందర్, కిషోర్, మోహన్ రావు తదితరులు శ్రీనివాస్ మృతిపట్ల సంతాపం తెలిపారు.



## మెగా హెల్త్ క్యాంపు నిర్వహణ అభినందనీయం

- ఎంపీపీ మేకల స్వప్న

**ఎల్కతుర్తి ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం బస్టాండు కూడలి వద్ద అంబేద్కర్ ఐడియాలజీ నచ్చి భావజాల వ్యాప్తి కోసం కృషి చేయడం అభినందనీయమని ఎంపీపీ మేకల స్వప్న అన్నారు. మండల కేంద్రంలోని జర్నలిస్ట్ గూడెం శ్యామ్ ఆధ్వర్యంలో భావజాల వ్యాప్తి కోసం జీవితాంతం తులసి చేసిన బొమ్మల కట్టయ్య నారాయణ జ్ఞాపకార్థము హనుమకొండ లోని శరత్ మ్యాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కూరపాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ అప్సర స్మైల్ డెంటల్ క్లినిక్ సహకారంతో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపు ముఖ్య అతిథిగా ఎంపీపీ మేకల స్వప్న సింగిల్ విండో చైర్మన్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.... సమ సమాజ స్థాపన కోసము అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిది ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు వైస్ ఎంపీపీ నగేష్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, అంబేద్కర్ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సందీప్ కర్రే తులసి కుమార్ సభ్యులు కే. సురేందర్, కర్రె నారాయణ కుమారుడు రాహుల్, హిందూ గోపాల్పూర్ ఎంపీటీసీ రాజేశ్వరరావు, చింతలపల్లి ఎంపీటీసీ రజిత రవీందర్, సర్పంచ్ వసంత నాగేశ్వర్, మర్రి రవికుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాతూరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.






## వన్ బూత్ ఫైవ్ యూత్ నినాదంతో ముందుకెళ్లాలి

- యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, బీనవేని రాకేష్

**భీమదేవరపల్లి ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీనవేని రాకేష్ ఆధ్వర్యంలో ఆదివారం యూత్ జోడో, బూత్ జోడో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా రాకేష్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల బూతులలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలను తయారుచేయడమే యూత్ జోడో బూతు జోడో అన్నారు. ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్త కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వన్ బూత్ ఫైవ్ యూత్ అనే నినాదంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు మంద సుమన్, చిదురాల సురేష్, బోయిని నరేష్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శులు పోచంపల్లి రాజిరెడ్డి, మేదరబోయిన శ్రీకాంత్, ఆదరి రాజేందర్, వివిధ మండలాల అధ్యక్షులు పోచవేని శ్రీశైలం, పాంద్రాల దామోదర్, నారగోని నరేందర్ గౌడ్, దూలం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు చెన్నవేణి విద్యాసాగర్, సోషల్ మీడియా కో. ఆర్డినేటర్ కూన విశ్వతేజ నాయకులు రెడ్డి యాదగిరి, మిట్టపల్లి ఆదర్శ్, మాదుగుల చింటూ, ఆసరి రఘు, ఎర్రోళ్ల చైతన్య, జెరిపోతుల సుభాష్, బండి రమేశ్, త్రిమూర్తి, కమలాసన్, తదితరులు పాల్గొన్నారు.



## ముల్కనూర్ పద్మశాలి కులసంఘ ఎన్నిక అధ్యక్షులుగా దార్న మోహన్ దాస్

**భీమదేవరపల్లి ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి కుల సంఘం పిలుపు మేరకు గ్రామ స్థాయి పద్మశాలి కుల సంఘం నూతన కమిటిని ముల్కనూర్ గ్రామంలోని పద్మశాలి భవనంలో ఆదివారం ఎన్నుకున్నారు. కమిటీ



అధ్యక్షులుగా దార్న మోహన్ దాస్, ప్రధాన కార్యదర్శిగా ఉడుత శ్రీనాథ్, ఉపాధ్యక్షులుగా చిదురాల ఐలయ్య, కార్యవర్గ సభ్యులుగా చిదురాల దిలీప్, మాచర్ల వెంకటేష్, బలబద్ర రాజు, రాపెల్లి అశోక్, దార్న గణేష్ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సేవ సంఘం అధ్యక్షులు రాపెల్లి రాజు, మాజీ అధ్యక్షులు గోలి రవి, కుల సంఘం పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ సొసైటీ (టిఓఎస్ఎస్), ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ


**జనగామ ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** జనగామ కలెక్టరేట్ కార్యాలయ మినీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ నుండి వచ్చేనెల 4వ తేదీ వరకు



జిల్లాలో పదవ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు జనగామ జిల్లా కలక్టర్ సి.హెచ్.శివలింగయ్య తెలిపారు. ఈ పరీక్షలు నిర్వహణ కోసం జనగామలో మూడు, స్టేషన్ఘన్పూర్ లో మూడు, మొత్తం ఆరు సెంటర్లను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేయనైనదని, జిల్లాలో (285) మంది పదవ తరగతి విద్యార్థులు, (666) మంది ఇంటర్మీడియట్ మొత్తంగా (951) మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు పరీక్షల నిర్వహణ కోసం సెంటర్ల వారిగా జిల్లా అధికారుల నియమించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు మధుమోహన్, కృష్ణవేణి, ఏసీపి దేవేందర్ రెడ్డి, డిఇఓ రాము, డిఐఓ శ్రీనివాస్, ఎస్సీ ఎంపీడీసీఎల్ వేణుమాధవ్, ఆర్టీసీ డిఎం జ్యోత్స్న, మున్సిపల్ కమిషనర్ రజిత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవీందర్ గౌడ్, పోస్టల్ డిపిఎం ప్రసాద్ బాబు, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సతీష్ కుమార్

**భీమదేవరపల్లి ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామానికి చెందిన మోకిడి రత్న ఇటీవలే మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



సోమవారం ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని రత్న కుమారులు మోకిడి వరుణ్ కుమార్, ఓం ప్రకాష్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట గ్రామ సర్పంచ్ రేణికుంట్ల శాంతి కుమార్, జడ్పీ చైర్మన్ డాక్టర్ మారపల్లి సుధీర్ కుమార్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, బిఆర్ఎస్ మండల మహిళ అధ్యక్షురాలు ఏనుగు సత్యవతి సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కో. ఆర్డినేటర్ మ్యాక లాజర్, సీనియర్ నాయకులు ఏనుగు ముత్యం రెడ్డి, కత్తుల మల్లయ్య కార్యకర్తలు వడ్డేపల్లి చక్రపాణి, మాడుగుల అశోక్, మోకిడి దామోదర్, గుడికందుల పున్ని తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అత్తమ్మ, సతీమణి రాధిక మాతృమూర్తి విజయ ఈ రోజు మృతి చెందారు. సంజయ్ కుమార్ దంపతులను పరామర్శించి అంతిమ యాత్రలో పాల్గొన్న మంత్రి కొప్పుల ఈశ్వర్

## సిపిఐఎం నాయకులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**కోరుట్ల ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ తిరుపతి నాయక్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి, తక్షణమే సిపిఎం నాయకులకు భద్రత కల్పించాలి. మొహమ్మద్ సుజాయిత్ అలీ మాట్లాడుతూ.... కోరుట్ల పట్టణంలో శాంతియుతంగా ఇల్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని శాంతియుతంగా ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులపై అధికార పార్టీ కౌన్సిలర్ భర్త అనుచరులతో కలిసి దాడి చేయడం సిగ్గుచేటు అని అన్నారు. దాడికి పాల్పడ్డ కేసు నమోదు చేసి కఠిన చర్య తీసుకోవాలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ హామీ నెరవేర్చకుండా న్యాయమైన పోరాటం చేస్తున్న నాయకులపై దాడులు చేయడం ఏమిటి అని ప్రశ్నించారు కాబట్టి తిరుపతి నాయక్ తక్షణమే భద్రత కల్పించాలని దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి అని కోరారు.

## బోయిగూడలో ఫైర్ యాక్సిడెంట్

### గ్యాస్ స్టౌవ్ నుంచి మంటలు

**సికింద్రాబాద్ ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ న్యూ బోయిగూడ లోని జై ప్రకాశ్ నగర్ బస్తీలో సోమవారం తెల్లవారుజామున 4 గంటలకు మహ్మద్ అన్వర్ ఇంట్లో ఫైర్ యాక్సిడెంట్ జరిగింది. రంజాన్ ఉపవాస దీక్ష మొదలు పెట్టడానికి ముందు అల్పహారం చేస్తున్న సమయంలో వంటగదిలో గ్యాస్ స్టౌవ్ నుంచి మంటలు ఎగిసిపడ్డాయి. ఇల్లంతా మంటలు, పొగ నిండిపోవడంతో భయాందోళన వ్యక్తం చేస్తూ చుట్టుపక్కల వాళ్ళు పరిగెత్తుకు వచ్చారు. చుట్టుపక్కల వాళ్ళు వచ్చి ఇంటిపైకి ఎక్కి సిమెంట్ రేకులను పగల కొట్టి పిల్లలను , ఇంట్లోని వారిని బయటకు తెచ్చారు. నీళ్ళు చల్లి మంటలను ఆర్పేశారు. వెంటనే గ్యాస్ సిలండర్ నుంచి పైప్ తొలగించి, సిలండర్ ను బయటకు తీసుకురావడంతో సిలండర్ పేలలేదు.



లేకుంటే పెద్ద ప్రమాదమే జరిగేది. అదృష్టవశాత్తు ప్రాణనష్టం కలగలేదు. కాని వంటపాత్రలు, దుస్తులు, ఇంట్లోని సామాగ్రి అంతా కాలి బూడిదైందని కుటుంబసభ్యులు రోదిస్తూ చెప్పారు. రెవిన్యూ సిబ్బంది వచ్చి పరిస్థితిని సమీక్షించారు.

## కుందారం ప్రజలకు పోలీసుల అవగాహన

**లింగాల ఘనపురం ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం కుందారం గ్రామంలో సీఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో దొంగతనాలు, సైబర్ క్రైమ్ నేరాలు, డ్రంకన్ డ్రైవ్ రోడ్డు ప్రమాదాలు,ఆత్మ



హత్యల పై గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగాల ఘనపురం ఎస్సై ప్రవీణ్ కుమార్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ పనుల పరిశీలన

**కోరుట్ల ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** పట్టణంలో 6 కోట్ల 50 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న వెజ్ %డ% నాన్ వెజ్ మార్కెట్ యొక్క రూఫ్ డోమ్ తుది దశ పనులను కోరుట్ల మున్సిపల్ వైస్ చైర్మన్ సందర్శించారు. గడ్డమీద పవన్



ఈసందర్భంగా మాట్లాడుతూ నిర్మాణ పనులను మరింత తొందరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు డిఈ అభినయ్, కౌన్సిలర్ పోగుల ఉమాలక్ష్మీనారాయణ, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్ సైట్ ఇంజనీర్ భరత్, పాల్గొన్నారు.

## 24 వేళ్ళతో జన్మించిన శిశువు

**కోరట్ల ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిజామాబాదు జిల్లా ఎర్గట్ల గ్రామానికి చెందిన రవళి అనే మహిళా డెలివరికి రాగా డాక్టర్లు ఆ మహిళకు సాధారణ కాన్పు చేశారు. మగ బిడ్డకు జన్మనిచ్చింది. కానీ ఈ జన్మించిన శిశువు చేతులకు, కాళ్లకు కలిపి (24) వేళ్ళతో జన్మించడం అరుదుగా జరుగుతాయని ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారని దాక్టర్లు తెలిపారు



## గాంధీ ఆసుపత్రి డైట్ టెండర్ల ప్రక్రియకు న్యాయస్థానం బ్రేక్

- పేషంట్లకు అందని ద్రాక్షలా మారిన రూ. 80 ల పుడ్డు

**సికింద్రాబాద్ ఏప్రిల్ 17 ( ప్రజామంటలు):** గాంధీ దవాఖాన డైట్ క్యాంటీన్ టెండర్ల ప్రక్రియకు న్యాయస్థానం బ్రేక్ వేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.... హాస్పిటల్ లో అడ్మిట్ అయి ట్రీట్మెంట్ పొందుతున్న ఇన్ పేషంట్లతో పాటు డ్యూటీ డాక్టర్లకు పుడ్డును సరఫరా చేసే డైట్ క్యాంటీన్ నిర్వహణ కోసం టెండర్లను ఆహ్వానించారు. మొత్తం 11 దరఖాస్తులు అమ్ముడుపోగా చివరి రోజైన సోమవారం సాయంత్రం ముగింపు సమయంలోపు ఐదుగురు దరఖాస్తుదారులు సీల్డ్కవర్లలో తమ టెండర్లను బాక్సుల్లో దాఖలు చేశారు. పేషంట్లకు బలవర్ధకమైన ఆహారం సరఫరా చేయాలని భావించిన ప్రభుత్వం డైట్ ఛార్జీలను రూ.40 నుంచి రూ.80 లకు పెంచి, రాష్ట్ర వ్యాప్తంగా పాత కాంట్రాక్ట్ లను రద్దు చేస్తూ.. నూతన టెండర్లను ఆహ్వానించాలని గతంలో జీవో జారీ చేసింది. గతేడాది ఏప్రిల్ నెలలో నూతన టెండర్లకు ఆహ్వానించారు. అప్పటికే గాంధీ డైట్ కాంట్రాక్టు దక్కించుకున్న సహస్ర సంస్థ తమ కాలపరిమితి పూర్తి కాలేదని, టెండర్ల ప్రక్రియను నిలుపుదల చేయాలని కోర్టును ఆశ్రయించగా న్యాయస్థానం సహస్ర సంస్థ పిటీషన్ను కొట్టివేసి టెండర్ల ప్రక్రియ కొనసాగించాలని తెలిపింది. అడ్వోకేట్ జనరల్ సలహా మేరకు టెండర్లను తెరిచి అర్హత సాధించిన శివనారీ సంస్థకు కాంట్రాక్టును కేటాయించారు. ఈ క్రమంలో సహస్ర సంస్థ తమకు అన్యాయం జరిగిందని మరోమారు కోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. వాదోపవాదాలు విన్న న్యాయస్థానం జిల్లా లేదా రాష్ట్ర డైట్ కమిటీలో తేల్చుకోవాలని సూచించింది. రాష్ట్ర డైట్ కమిటీ ఆదేశాల మేరకు ఈనెల 3వ తేది నుంచి నూతనంగా డైట్ టెండర్లను ఆహ్వానించారు. ఈ నేపధ్యంలో తాజాగా సోమవారం శివనారీ సంస్థ కోర్టును ఆశ్రయించింది. గతంలో అర్హత సాధించినప్పటికీ డైట్ నిర్వహణ బాధ్యతలు అప్పగించలేదని, ఇప్పుడు కొత్తగా డైట్ టెండర్లకు ఆహ్వానించడం తగదని, తమకు అన్యాయం జరిగిందని కోర్టును ఆశ్రయించడంతో న్యాయస్థానం టెండర్ల ప్రక్రియపై స్టే విధించడంతో మంగళవారం సీల్డ్ టెండర్లను తెరిచి, టెండర్ ను




ఫైనల్ చేసే ప్రక్రియ అర్ధాంతరంగా నిలిచిపోనుంది. కోర్టు స్టే విధించినట్లు తమకు మౌళికంగా సమాచారం అందిందని, లిఖితపూర్వకంగా అందిన తర్వాత న్యాయనిపుణుల సలహా, సూచనల మేరకు తదుపరి చర్యలు చేపడతామని ఆస్పత్రి అడ్మినిస్ట్రేషన్ అధికారులు పేర్కొన్నారు. గాంధీలో నిరుపేద రోగులకు పౌష్టికాహారం అందకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరలేదని, వైద్యమంత్రి హరీష్‌రావు, ఇతర ఉన్నతాధికారులు స్పందించి సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని పలువురు పేషంట్లు కోరుతున్నారు. గాంధీ ఆసుపత్రిని దృష్టిలో పెట్టుకొని పెంచిన డైట్ ఛార్జీలు రాష్ట్ర వ్యాప్తంగా ఆసుపత్రుల్లో అమలవుతుండగా, ఒక్క గాంధీ దవాఖానలోనే ఏడాది గడిచినా అమలుకు నోచుకోకపోవడంపై పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ తాళాలు ఎక్కడ?

- విచారణ చేసి దోషులను శిక్షించాలి
- అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**మల్యాల ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** ధర్మపురి శాసన సభా స్థానానికి 2018 లో జరిగిన ఎన్నికల్లో ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పట్టువదాలని విక్రమారకునిలా ఎన్నికల పిటిషన్ వేసి ఎన్నికల అక్రమాలను బయటపెట్టాలని ప్రయత్నిస్తున్నాడు. హైకోర్ట్ ఆదేశాలతో ఎన్నికలకు సంబందించిన లెక్కల కాగితలను తేవడానికి స్ట్రాంగ్ రూమ్ కు వెళితే డానీ తాళం చెవులు మాయం అయ్యాయి. దీనిపై విచారణకు ఢిల్లీ నుండి ప్రత్యేక ఎన్నికల అధికారి నాచుపల్లి లోని జేఎన్టీయూ కళాశాలకు చేరుకున్నారు. దీనిపై ఆడలూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ%ొా%. డాక్టర్ వి ఆర్.కే. కళాశాలలో స్ట్రాంగ్ రూమ్ కీస్ మిస్సయిన సందర్భంలో దానికి బాధ్యత ఎవరు అని హైకోర్టును ఆశ్రయించామని, దీంతో విచారణ నిమిత్తం జేఎన్టీయూలో అప్పటి ఎన్నికల అధికారులను ఢిల్లీ నుండి భారత ఎన్నికల అధికారి విచారిస్తున్నారని తెలిపారు. అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ, తాళాలు మీస్ అయిన దాని గురించి బాధ్యులు ఎవరైతే ఉన్నారో వారిపై చర్యలు తీసుకోవాలని కోరామని, హైకోర్టు పై పూర్తి నమ్మకం ఉందని అన్నారు. ధర్మపురి నియోజకవర్గ దళితులకు సంబంధించిన నియోజకవర్గం తోటి దళితునికి అన్యాయం జరిగిందని లక్ష్మణ్ కుమార్ కోర్టును ఆశ్రయించినప్పుడు ఆ స్ట్రాంగ్ రూమ్ కీస్ మిస్ ప్లేస్ అయినప్పుడు దానికి ఎవరు బాధ్యత వహిస్తారని దీనికి పూర్తి బాధ్యత కొప్పుల ఈశ్వర్ వహించాల్సి వస్తుందని అధికార పార్టీలో అక్రమంగా గెలుపొందారని, దీంతో మేము హైకోర్టును ఆశ్రయించామని ఒకవేళ కొప్పుల ఈశ్వర్ నిజాయితీగా గెలుపొంది ఉంటే తాను కూడా దీనిపై స్పందించాల్సిన అవసరం ఉండేది కాదని, కానీ 14వ రౌండ్ కు సంబంధించిన ఫలితాలలో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ 13వ రౌండ్ కల్లా 3,000 పైచిలుకు ఆదిక్యతలో ఉన్న ఒకసారిగా కొప్పుల ఈశ్వర్ 14వ రౌండ్ కు 400 ఆధిక్యత ఎలా సాధించారని ఆయన ప్రశ్నించారు. దీనికి సహకరించిన అప్పటి ఎన్నికల అధికారుల కారణమని ఈ విషయంలో ఏ తప్పులు లేకుంటే విచారణ జరిపించాలనే ఆలోచనలో ఇప్పటివరకు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. దీనిపై కొప్పుల ఈశ్వర్ తక్షణమే ఎంక్వయిరీ కి ఆదేశాలు ఎందుకు ఇవ్వడం లేదని ఈ గెలుపు పై పూర్తి అనుమానం ఉందని లక్ష్మణ్ కుమార్ అన్నారు. కొప్పుల ఈశ్వర్ ఎన్నికల ఫలితాలు రీకౌంటింగ్ కు సిద్ధమని ఎందుకు అనడం లేదని మీడియా ముఖంగా ప్రశ్నించారు. న్యాయస్థానంపై మాకు పూర్తిగా నమ్మకం ఉందని చివరిగా న్యాయపోరాటం చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ పెద్దలు పూర్తిగా మాకు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు.



## సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డ్స్ 2023 లో ప్రతిభకనబరిచిన జ్యోతి విద్యార్థులు

**జగిత్యాల/ హైదరాబాద్ ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీకి చెందిన విద్యార్థులు సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన 30 వ స్టేట్ లెవెల్ ఒలింపియాడ్, సి.వి. రామన్ యంగ్ జీనియస్ అవార్డ్స్-2023 లో ప్రతిభ కనబరిచారు. ఈ సంధర్భంగా హైదరాబాద్ లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో నిర్వహించిన ప్రతిభ పురస్కారానికి ముఖ్య అతిథిగా హాజరైన సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయకమైన సందేశం ఇచ్చారు. 9 వ తరగతి కి చెందిన డి. సాయి మనోజ్ఞ రాష్ట్ర స్థాయిలో 2 వ స్థానం, 10 తరగతి కి చెందిన ఎస్. పావని జిల్లా స్థాయిలో మొదటి స్థానం, 7 వ తరగతి కి చెందిన బి. నిఖిలేష్ జిల్లా స్థాయిలో 2 వ స్థానం, 3 వ తరగతి కి చెందిన ఎస్.శ్రీపాద వల్లభ జిల్లా స్థాయి 2 వ స్థానం పొందారు. వీరిని సూచిర్ ఇండియా ఫౌండేషన్ చైర్మన్ వై. కిరణ్, సినీనటుడు అడివి శేష్ జ్ఞాపిక మరియు ప్రశంస పత్రంతో అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హారి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అత్యంత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అజిత, రజిత, సుమన్ రావు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




## మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రజావాణిలో రైతు ఫిర్యాదు

**సైదాపూర్ ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన రుద్రారపు సంజీవ్ అనే రైతు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు మొక్కజొన్నలను కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, కొనుగోలు చేయాలని, వివిధ గ్రామాలలో అధిక సంఖ్యలో మొక్కజొన్న పంట పండించిన రైతులు, మొక్కజొన్నలు, మక్కలు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కనీస మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని, మొక్కజొన్న పండించిన రైతులను ఆదుకోవాలని కలెక్టర్ ను కోరారు .మొక్కజొన్న పంటకు దళారులు కనీస గిట్టుబాటు ధర కూడా పెట్టి కొనుగోలు చేయట్లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు . రుద్రారపు సంజీవ్ కలెక్టర్ కు ప్రజావాణిలో తన వ్యవసాయ భూమిలో పండించినటువంటి మొక్కజొన్న బొత్తులతో నిరసన తెలియజేశారు. ఇదివరకే రైతు లు వడ్లను బయటి దళారులకు అమ్ముకొని కనీసపు మద్దతు ధర లేకుండా మరి దళారులు రైతుకు వచ్చే డబ్బులను కూడా ఎగ్గొట్టే ప్రయత్నం చేసి రైతులను యాసంగి పెట్టుబడులకు ధనం లేకుండా దళారులు రైతులను తీవ్రంగా మోసం చేశారు, మళ్లీ మక్కల విషయంలో ఎటువంటి మోసాలు



జరగకుండా ఉండడానికి మొక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కలెక్టర్ ను కోరారు.

## ఉత్సాహంగా సాగిన 'మియాపూర్ రన్' 1000 ప్లస్

**మియాపూర్ ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** ఆరోగ్యకరమైన జీవనశైలి మరియు సుస్థిర జీవనాన్ని ప్రోత్సహిస్తూ అవంతిక కన్స్ట్రక్షన్స్‌తో కలిసి స్పోర్ట్స్ ఎరీనా నిర్వహించిన ఉత్సాహభరితమైన పరుగుతో హైదరాబాద్



మియాపూర్లో జరిగింది ఆరోగ్యకరమైన జీవనశైలి మరియు స్థిరమైన జీవనాన్ని ప్రోత్సహించే కార్యక్రమంగా "మియాపురన్" మొదటి ఎడిషన్ ఏప్రిల్ 16న జరిగింది. మెట్రో స్టేషన్ సమీపంలోని మియాపూర్ లింక్ రోడ్డు వద్ద ఉదయం 5:30 గంటలకు, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ రన్ ను జెండా ఊపి ప్రారంభించారు. పరుగు కేటగిరీలు 2 కిమీ, 5 కిమీ మరియు 10 కిమీ. 5 సంవత్సరాల నుండి 75 సంవత్సరాల వయస్సు గల రన్‌లో దాదాపు 1000o మంది పాల్గొనేవారు. 10కిలోమీటర్లు, 5కిలోమీటర్లలో మొదటి ముగ్గురు విజేతలకు స్త్రీ, పురుష విభాగాల్లో నగదు బహుమతులు అందించారు. ఈ వార్షిక ఈవెంట్‌ను అవంతిక కన్స్ట్రక్షన్స్ తో కలిసి స్పోర్ట్స్ ఎరీనా నిర్వహించింది.

### రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ ఉత్తమ గ్రామపంచాయితీ

## అవార్డును అందుకున్న చిట్ల స్వరూప

**లింగాల ఘనపురం ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం నెల్లుట్ల గ్రామ పంచాయతీ జాతీయ ఉత్తమ



గ్రామపంచాయితీ అవార్డును గ్రామ సర్పంచ్ చిట్ల స్వరూప రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా జాతీయ ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు పురస్కారాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీపీలు, జడ్పీ చైర్‌పర్సన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భగవత్ గీత జ్ఞాన దైవ గ్రంథాల ప్రచారం


**ఎల్కతుర్తి ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలో శ్రీ పశుపతి శివాలయములో కేతిరి సుదర్శన్ రెడ్డి బాలగం



సినిమాలో కొమురయ్య పాత్రలో నటించిన వీరికి శివాలయములో సన్మానం ఆశీర్వచనం చేసి త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞానం పరిచయం చేసి త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు అనుబంధ గ్రంథాలు అందించామని ఇందూ జ్ఞాన వేదిక ఎల్కతుర్తి శాఖ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సభ్యులు వెంకట్ సుమన్ లింగమూర్తి శివ రేవతి రాణి, కళ్యాణి, కల్పన, తనుష, దివిజ, క్షేత్రజ్ఞ, ఆదిత్య, రేణుక, భావనరుషి సూరయ్య, శంకరా చారి, రమేశ్, కపివర్ధన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమర్ నాథ్ యాత్రికులకు గాంధీలో మెడికల్ ఫిట్ నెస్ సర్టిఫికెట్లు

**సికింద్రాబాద్ ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఏడాది లాగే ఈ సారి కూడ అమర్ నాథ్ యాత్రకు వెళ్ళే యాత్రికులకు మెడికల్ ఫిట్ నెస్ సర్టిఫికెట్లను అందచేయనున్నారు. అమర్ నాథ్ యాత్రకు వెళ్ళగోరు యాత్రికులకు గాంధీ ఆసుపత్రిలో ఫిట్నెస్



OFFICE OF THE SUPERINTENDENT: GANDHI HOSPITAL,
SECUNDERABAD.
MEDICAL RECORDS DEPARTMENT

CIRCULAR

Attention to All the Pilgrims of Amarnath Shrine Yatra – 2023, are hereby informed that The Medical Board will be conducted on every working Wednesday at 10.30 AM for issuing of Medical Fitness Certificate to the Pilgrims of Amarnath Shrine Yatra.

Hence, All the applicants of Amarnath Yatra are hereby informed to report to the Medical Records Department of this Hospital along with a request application addressed to the Superintendent and also with the following investigations Reports on every Working ~~Wednesday~~ Tuesday at 10.30 AM for issuing of Heath Fitness Certificate by the Medical Board.

CSA/RMO-I

SUPERINTENDENT,
Gandhi Hospital, Secunderabad.

Investigations required.

1). CBP/ESR
2). CUE

సర్టిఫికెట్లు ఇవ్వనున్నారు. ప్రతి మంగళవారం గాంధీ ఆసుపత్రిలో ఎం.ఆర్.డీ (మెడికల్ రికార్డు డిపార్ట్మెంట్) సెక్షన్ లో యాత్రికులకు ఫిట్ నెస్ సర్టిఫికెట్లు ఇస్తామని, ఇందుకుగాను సీబీపీ, సీయూఈ, ఈసీజీ, చెస్ట్ ఎక్స్రే, ఎస్. క్రిటైనన్, ఎఫ్.బీ.ఎస్ ఇలా.. ఆరు రకాల వైద్య పరీక్షలు చేయించుకొని , వాటి రిపోర్టులతో గాంధీకి వచ్చి ఫిట్ నెస్ సర్టిఫికెట్లు పొందవచ్చని అధికారులు తెలిపారు. 50 ఏండ్లకు పైబడిన వారు మాత్రం పైన పేర్కొన్న ఆరు రకాల వైద్య పరీక్షలతో పాటు రెండు మోకీళ్ళ ఎక్స్ రే రిపోర్టు కూడ సమర్పించాల్సి ఉంటుంది. వైద్య పరీక్షలు బయట చేయించుకోవచ్చని, లేదా గాంధీ ఆసుపత్రిలో కూడ చేస్తామన్నారు.

# పాము కాటుతో వ్యవసాయ మహిళ మృతి



**ఎల్కతుర్తి ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** పాము కాటుతో మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని దండేపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై జక్కుల పరమేష్ తెలిపిన వివరాల మేరకు, ద%శీ%డేపల్లి గ్రామానికి చెందిన మాచర్ల స్వప్న 40 సంవత్సరాలు, వరి కోతల నిమిత్తం పోలం పనులకు వెళ్లింది. సాయంత్రం నాలుగు గంటల సుమారు పాముకాటుతో గాయపడగా, గమనించిన పక్కన ఉన్న రైతులు, 108 వాహనానికి సమాచారం అందించారు. ఆమెను వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా, పరిస్థితి విషమించి మరణించింది. భర్త మల్లయ్య ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# గాంధీ ఆసుపత్రిలో ఇన్ఫెక్షన్ల కంట్రోల్ కమిటీ సమావేశం

**సికింద్రాబాద్ ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిలో మంగళవారం కాన్ఫరెన్స్ హాల్ లో ఆసుపత్రి ఇన్ఫెక్షన్ల కంట్రోల్ కమిటీ (హెచ్ఐసీసీ) సమావేశం ఆసుపత్రి సూపరింటెండెంట్ అధ్యక్షతన జరిగింది. ఆపరేషన్ల థియేటర్లు, పోస్టు



ఆపరేషన్ యూనిట్లు, ఐసీయూ వార్డులు, హెచ్డీయూ యూనిట్లలో ఇన్ఫెక్షన్లు సోకకుండా తగిన చర్యలు తీసుకోడానికి ప్రతి బ్లాక్ కు ఆర్ఎంవోలు, నర్సింగ్ సిబ్బంది, డాక్టర్లు, సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బందితో కమిటీ లు వేశామని సూపరింటెండెంట్ ప్రొ.రాజారావు తెలిపారు. వీరు ప్రతి వారం తమ పరిధిలోని ప్రాంతంలోని ఇన్ఫెక్షన్లు, గాలి నాణ్యత, తదితర వివరాలతో నివేదికలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. నిర్లక్ష్యం వహించిన వారికి మెమోలు జారీ చేస్తామన్నారు. సమావేశంలో ఆర్ఎంవోలు డా. జయకృష్ణ, డా. వెంకటరమణ, డా. రాము, డా. ప్రభుకిరన్, డా. నరేందర్ కుమార్, నర్సింగ్ సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రకృతితో మానవాళి మనుగడ అంశంపై ఓరియంటేషన్

**హనుమకొండ ఏప్రిల్ 17 (ప్రజామంటలు):** ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్



కెమికల్ టెక్నాలజీ (హైదరాబాద్) సీనియర్ శాస్త్ర వేత్త డాక్టర్ కే సురేష్ బాబు కే యూ రసాయన శాస్త్ర విభాగం లో పరిశోధకులు, విద్యార్థులు, అధ్యాపకులనుద్దేశించి దేశీయ, ప్రాకృతిక వనరులను వినియోగించి డ్రగ్ ను తాయారు చేయాలనీ, స్టార్ట్ అప్ లు ఆ దిశగా ఆలోచించాలి అన్నారు. "ట్రాన్స్లేషనల్ రీసెర్చ్ అండ్ స్టార్ట్ అప్స్ ఇన్ నాచురల్ ప్రొడక్ట్స్ అండ్ డ్రగ్ డిస్కవరీ అనే అంశంపై విస్తృత ఉపన్యాసం చేసారు. దేశీయ, ప్రాకృతిక వనరుల వినియోగం, వాటి ప్రాముఖ్యత, రోజువారీ దినచర్యలో ఎలా భాగం చేసుకోవచ్చో వివరించారు, ఈ కార్యక్రమంలో విభాగ అధిపతి, అధ్యాపక సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రుద్రంగి టీజర్ విడుదల

జగపతి బాబు, ఆశిష్ గాంధీ, మమతా మోహన్ దాస్, విమలా రామన్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'రుద్రంగి'. అజయ్ సామ్రాట్ దర్శకుడు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే అన్ని పాత్రల ఫస్ట్ లుక్ పోస్టర్స్‌తో ఆసక్తిని పెంచిన టీమ్..టీజర్‌ను రిలీజ్ చేసింది. స్వతంత్రం తర్వాత ఆనాటి తెలంగాణ పరిస్థితుల నేపథ్యంలో ఈ చిత్రాన్ని రూపొందించినట్టు టీజర్ ద్వారా అర్థమవుతోంది. జగపతి బాబు భీం రావు దేశ్ ముఖ్ అనే క్రూరమైన దొర పాత్రలో కనిపిస్తున్నాడు.'స్వాతంత్రం మాకే కానీ బానిసలకు కాదు, వాడు బలవంతుడు కావొచ్చు కానీ నేను భగవంతుడిని' అనే డైలాగ్స్‌తో పాటు జగపతిబాబు చేసిన యాక్టింగ్‌తో ఆయన క్యారెక్టర్ ఎంత క్రూయెల్‌గా ఉంటుందో తెలుస్తోంది. ఇక జ్వాలాబాయి దేశ్ ముఖ్‌గా మమతా మోహన్ దాస్ కూడా జగపతి పాత్రకు తీసిపోని విధంగా అహంకారంతో కనిపిస్తోంది. మొత్తానికి టీజర్‌తో సినిమాపై క్యూరియాసిటీని పెంచారు మేకర్స్. మే 26న సినిమా రిలీజ్ చేయనున్నట్టు అనౌన్స్ చేశారు.





# ఆ రెండు సినిమాలురీ రిలీజ్ చేస్తే మంచిది

**సుకుమార్ భార్య తబితా సుకుమార్**

సుకుమార్ డైరెక్టర్‌గా సక్సెస్ ఫుల్ సినిమాలు చేయడానికి సుకుమార్ సతీమణి తబితా ప్రధాన కారణమని చెప్పొచ్చు. ఆమె ఇచ్చే సపోర్ట్ వల్లే సుక్కు అద్భుతాలు చేస్తున్నారు. సుకుమార్ రైటింగ్స్ పేరుతో సుకుమార్ నిర్మిస్తున్న సినిమాలను ఆయన సతీమణి తబితా సుకుమార్ దగ్గర ఉండి చూసుకుంటున్నారు. అంతేకాదు ఆమె లాండ్రీ కార్డ్ అనే ఒక బిజినెస్ ని కూడా స్టార్ట్ చేశారు. రీసెంట్ గా ఒక స్పెషల్ చిట్ చాట్ లో సుకుమార్ డైరెక్ట్ చేసిన ఓ రెండు సినిమాలు రీ రిలీజ్ చేస్తే బాగుంటుందని ఆమె అభిప్రాయాన్ని వెల్లడించారు. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన జగడం 1 నేనొక్కడినే సినిమాలు థియేట్రికల్ రిజల్ట్ నిరాశపరిచాయి. కానీ ఆ సినిమాలు స్మాల్ స్క్రీన్ పైన డిజిటల్ స్ట్రీమింగ్ లో ఇప్పటికీ మంచి క్రేజ్ తెచ్చుకుంటున్నాయి. థియేటర్ రిలీజ్ టైం లో ఆడియన్స్ ఆ సినిమాలను సరిగా రిసీవ్ చేసుకోలేదు. అయితే ఈ విషయాన్ని చెబుతూ ప్రస్తుతం ప్రేక్షకుల మైండ్ సెట్ మారింది అందుకే ఆ రెండు సినిమాలు ఇప్పుడు రీ రిలీజ్ చేస్తే చూస్తారని అంటున్నారు తబిత సుకుమార్. ఆమె ఆలోచన కరెక్టే అని కొందరు అంటున్నారు. మహేష్ 1 నేనొక్కడినే ఫ్లాప్ అయినా కూడా మహేష్ కెరీర్ బెస్ట్ పర్ఫార్మెన్స్ అంటే ఫ్యాన్స్ ఆ సినిమానే చెబుతారు. దేవి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా నెక్ట్స్ లెవల్ లో ఉంటుంది. అయితే ఆ సినిమాను థియేటర్ లో ఆదరించని ప్రేక్షకులు ఇప్పుడు ఆ సినిమాను పొగుడుతున్నారు. ఇక జగడం సినిమా కూడా అంటే ఆర్య తర్వాత సుకుమార్ చేసిన ఈ సినిమా కమర్షియల్ గా వర్క్ అవుట్ కాకపోయినా ఆ తర్వాత ఆ సినిమాలో సీన్స్ చాలా పాపులర్ అయ్యాయి. సో తబితా సుకుమార్ చెప్పినట్టుగా జగడం 1 నేనొక్కడినే సినిమాలు రీ రిలీజ్ అయితే మాత్రం ఆ సినిమాలను అభిమానించే ఫ్యాన్స్ మరోసారి వెండితెర మీద వాటిని చూసే ఛాన్స్ ఉంటుంది. మరి తబితా సుకుమార్ రిక్వెస్ట్ ని ఎవరైనా సీరియస్ గా తీసుకుని వాటిని రీ రిలీజ్ చేసే ఏర్పాటు చేస్తారేమో చూడాలి.

# ఎన్టీఆర్‌తో పాటు..రామ్‌చరణ్‌తోనూ

## రెండో సినిమాకు ఓకే చెప్పిన జాన్వీకపూర్

శ్రీదేవి కూతురు జాన్వీకపూర్ టాలీవుడ్ ఎంట్రీ అంటూ గత కొన్నేండ్లుగా ప్రచారం జరగగా, ఇటీవల ఎన్టీఆర్‌తో జోడీగా కొరటాల సినిమాలో ఎంటర్ అయ్యింది. తాజాగా మరో స్టార్ హీరోకి జంటగా జాన్వీ కనిపించనుందనే టాక్ టాలీవుడ్‌లో వినిపిస్తోంది. రామ్ చరణ్ హీరోగా 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సాన దర్శకత్వంలో ఓ మూవీ రూపొందనున్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్‌గా జాన్వీ కపూర్‌ను సంప్రదించగా.. ఆమె దాదాపుగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందని తెలుస్తోంది. అంటే 'ఆర్ఆర్ఆర్'తో పాన్ వరల్డ్‌లో గుర్తింపును అందుకున్న ఇద్దరు స్టార్ హీరోలతోనూ నటించే చాన్స్ అందుకుంటోంది. ఈ రెండు చిత్రాలతో టాలీవుడ్‌లో గ్రాండ్‌గా కెరీర్ స్టార్ట్ చేయబోతోందామె. దర్శకుడు బుచ్చిబాబు ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్‌లో బిజీగా ఉన్నాడు. కబడ్డీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ చిత్రం తెరకెక్కనుందని తెలుస్తోంది. అలాగే ఇందులో కూడా చరణ్ డ్యూయెల్ రోల్‌లో కనిపించనున్నాడట. ఒక హీరోయిన్‌గా జాన్వీ కపూర్‌ను, మరో హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్‌ని తీసుకోబోతున్నట్టు తెలుస్తోంది. అలాగే ఏ.ఆర్.రెహమాన్‌తో ఈ మూవీకి మ్యూజిక్ చేయించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే టాక్ వినిపిస్తోంది.





# ఎన్టీఆర్ రేంజ్ పెంచేలా కొరటాల చిత్రం

ఎన్టీఆర్ గత చిత్రం ఆర్ఆర్ఆర్ తో పాన్ ఇండియా రేంజ్‌లో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో ప్రస్తుతం ఆయన చేస్తున్న సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఆ అంచనాలను అందుకునేందుకు దర్శకుడు కొరటాల శివ కాస్త ఎక్కువగానే హోమ్ వర్క్ చేసి ఎన్టీఆర్ 30 ని మొదలు పెట్టడం జరిగింది. ఇటీవలే షూటింగ్ ప్రారంభం అయిన ఎన్టీఆర్ 30 గురించి రకరకాలుగా ప్రచారం జరుగుతోంది. సినిమాలో బాలీవుడ్ స్టార్‌ని విలన్ గా చూపించబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాలో ఎన్టీఆర్ అతి పెద్ద విలన్ గా కనిపిస్తాడట. మంచి వాడు న్యాయం కోసం చేసే యుద్ధం కన్నా.. ఓ చెడ్డ వాడు అన్యాయంపై చేసే యుద్ధమే ఎంతో గొప్పది అన్నట్లుగా ఈ సినిమా స్టోరీ లైన్ సాగుతుందట. చెడ్డ వాడు అన్యాయం పై చేసే పోరాటం ను అద్భుతంగా దర్శకుడు కొరటాల శివ చూపించబోతున్నాడు. చెడ్డవాడిగా ఎన్టీఆర్ ను చూపించబోతున్నట్లుగా కూడా తెలుస్తోంది. ఈ సినిమాలో ఎన్టీఆర్ కు జోడీగా జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే రెండవ షెడ్యూల్ చిత్రీకరణ జరుపుతున్నారు. మంచి కథ కథనంతో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు సమాచారం అందుతోంది. ఈ సినిమా కోసం జాన్వీ కపూర్ కాకుండా మరో హీరోయిన్ ని కూడా ఎంపిక చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లుగా తెలుస్తోంది. పాన్ ఇండియా రేంజ్ లో ఈ సినిమా విడుదల చేసే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నట్లుగా యూనిట్ సభ్యులు చెబుతున్నారు. ఎన్టీఆర్ ఈ సినిమా తర్వాత హిందీలో ఒక సినిమాను చేయబోతున్న విషయం తెల్సిందే.


# సింగిల్ క్యారెక్టర్ తో సూపర్ సస్పెన్స్

అప్పుడప్పుడు ఇండస్ట్రీలో ప్రయోజాత్మక సినిమాలు వస్తూ ఉంటాయి. అలాంటి మూవీస్ లలో కొన్ని ప్రజాదరణ పొందినవి కూడా ఉన్నాయి. అయితే ఇలాంటి ప్రయోజాలు చేయడానికి దర్శకులు అస్సలు సాహసించరు. కొత్త దర్శకులు అయితే చాలా మంది ప్రయోగాల జోలికి వెళ్లరు. అయితే ఇప్పుడు టాలీవుడ్ లో హాలో మీరా అనే సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకి వస్తోంది. ఈ మూవీ కేవలం ఒకే ఒక్క పాత్రతో తెరకెక్కించడం విశేషం.కాకర్ల శ్రీనివాస్ దర్శకత్వంలో ఈ మూవీ తెరకెక్కింది. గార్గేయ ఎర్లగడ్డ ఈ మూవీతో హీరోయిన్ గా పరిచయం అవుతోంది. ఇక ఈ మూవీ ట్రైలర్ ఇప్పటికే ప్రేక్షకుల ముందుకి వచ్చి ఆకట్టుకుంటోంది. మరో నాలుగు రోజుల్లో పెళ్లి పెట్టుకున్న ఒక అమ్మాయి షాపింగ్ కి వచ్చి తిరిగి కారులో ఇంటికి వెళ్తోంది. ఈ మధ్యలో జరిగే సంఘర్షణల సమాహారంగా ఈ మూవీ కథాంశం ఉండబోతోంది అని ట్రైలర్ తో ప్రెజెంట్ చేశారు. బాయ్ ఫ్రెండ్ తో బ్రేక్ అప్ అయ్యి పెళ్లి రెడీ అయిన మీరా కాబోయే వాడితో కబుర్లు చెబుతోంది. ఇంతలో ప్రియుడు ఆత్మహత్యాయత్నం చేసాడనే విషయం పోలీసుల నుంచి తెలుసుకుంటుంది. సూసైడ్ లెటర్ లో మీ పేరు రాసారంటూ పోలీసులు చెబుతారు. పోలీస్ స్టేషన్ కి రావాల్సి ఉంటుందని అంటారు. ఇక ఆ విషయం కాబోయే పెళ్లి కొడుక్కి కూడా తెలిసిపోవడంతో అతను అవమానిస్తాడు. ఇన్ని సంఘర్షణల మధ్య మీరా ఎలాంటి నిర్ణయం తీసుకుంది అనే ఇంటరెస్టింగ్ ఎలిమెంట్స్ తో మూవీని తెరకెక్కించినట్లు ట్రైలర్ బట్టి తెలుస్తోంది. ఈ నెల 21న ప్రేక్షకుల ముందుకి రాబోతున్న ఈ మూవీకి ప్రేక్షకుల ఎంత వరకు కనెక్ట్ అవుతుందనేది వేచి చూడాలి. ప్రయోగాత్మకంగా కమర్షియల్ ఎలిమెంట్స్ లోనే తెరకెక్కించిన చిత్రంగా హాలో మీరా ట్రైలర్ బట్టి తెలుస్తోంది. ఇక హాలో మీరా రిలీజ్ అయ్యే సమయంలోనే సాయి ధరమ్ తేజ్ విరూపాక్ష మూవీ కూడా రాబోతూ ఉండటం విశేషం. మరి ఈ రెండింటిలో ప్రేక్షకుడి ఓటు దేనికి ఉంటుందనేది చూడాలి.

# శరవేగంగా మహేశ్, త్రివిక్రమ్ సినిమా

## సోషల్ మీడియా ఫోటోలతో ఫ్యాన్స్‌లో ఆసక్తి

సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రంలో నటిస్తున్న విషయం తెల్సిందే. వీరిద్దరి కాంబో సినిమా కోసం ప్రేక్షకులు ,ఫ్యాన్స్ దశాబ్ద కాలంగా వెయిట్ చేస్తున్న విషయం తెల్సిందే. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్ లో రూపొందుతున్న ఈ సినిమా గురించి గత కొంత కాలంగా ఏదో ఒక పుకారు సోషల్ మీడియాలో షికారు చేస్తూనే ఉంది.ఈ సినిమా ఫొటోలు ఇటీవల తెగ సోషల్ మీడియా ద్వారా లీక్ అవుతూ సినిమా పై ఆసక్తిని పెంచుతున్నాయి అనడంలో సందేహం లేదు. పిక్స్ లీక్ అవ్వడం వల్ల సినిమాపై ఆసక్తి పెరుగుతోంది. తాజాగా ఈ సినిమా గురించి ఒక విషయం లీక్ అయ్యి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ సినిమాలో హీరో పాత్రకు ఉండే ఒక డిసీజ్ గురించి పుకార్లు షికార్లు చేస్తున్నాయి. కథ ఇంటర్వెల్ కు ముందు హీరో పాత్రకు ఒక డిసీజ్ ఉన్నట్లుగా ట్విస్ట్ ఇస్తారు. ఆ డిసీజ్ గురించి సెకండ్ హాఫ్ లో ప్రధానంగా ఉంటుందని ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఈ లీక్ గురించి రకరకాలుగా చర్చ జరుగుతోంది. హీరోకు ఏదో ఒక డిసీజ్ ఉంటే లక్ కలిసి వస్తుందని ఈ మధ్య ఒక సెంటిమెంట్ గా భావిస్తున్నారు. అందుకే ఈ సినిమాకి త్రివిక్రమ్ ఇలా ఎ÷–లాన్ చేసి ఉంటాడని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మహేష్ బాబుతో చాలా సంవత్సరాల తర్వాత చేస్తున్న సినిమా అవ్వడంతో పాటు.. భారీ అంచనాలున్న సినిమా అవ్వడం తో త్రివిక్రమ్ కాస్త ఎక్కువ శ్రద్ధ పెడుతున్నాడు. అందులో భాగంగానే ఈ సినిమా కోసం కాస్త ఎక్కువ సమయం తీసుకుంటున్నాడు అంటూ వార్తలు వస్తున్నాయి.వచ్చే ఏడాది ఆరంభంలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాలో మహేష్ బాబుకు జోడీగా పూజా హెగ్డే నటిస్తున్న విషయం తెల్సిందే. శ్రీలీలా



మరో హీరోయిన్ పాత్రలో కనిపించబోతుంది. త్రివిక్రమ్ గత చిత్రం అల వైకుంఠపురంలో ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. అందుకే ఈ సినిమా పై అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలకు తగ్గట్లుగా దర్శకుడు త్రివిక్రమ్ ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు రావడం ఖాయం అంటున్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com